సాక్షి 24|7

కృష్ణాజిల్లా

ఆదివారం
13-8-2017



కీసర టోల్ గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో అందరూ సొంతూరు బాటపట్టారు. దీంతో విజయవాడ రైల్వేస్టేషన్, బస్టాండ్ శనివారం కిటకిటలాడాయి. బస్సులు, రైళ్లు ఖాళీ లేకపోవడం ఎక్కువ మంది కార్లలో బయలుదేరి వెళ్లారు. దీంతో కిసర టోల్‌గేట్ వద్ద పెద్ద ఎత్తున వాహనాలు బారులుతీరాయి.



విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ, చిన్నారిని కిటికీలో నుంచి బస్సులోకి ఎక్కిస్తున్న దృశ్యం

అయిననూ పోయిరావలె..

7, 20లో



ఉద్రిక్తత

బందరు రోడ్డు విస్తరణ కోసం పోరంకిలో శనివారం చేపట్టిన భవనాల తొలగింపు ప్రక్రియ ఉద్రిక్తతకు దారితీసింది.

16లో



పల్లె నిద్ర

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం బందరు మండలం చిన్నాపురం గ్రామంలో శనివారం రాత్రి 'పల్లె నిద్ర' చేశారు.

2లో



ఒక్కడు

గోల్ఫ్ చాలా రిలాక్స్ గేమ్. వారధి కింద పచ్చిక బాగుంది. ఒక్క డినే ప్రతి రోజు రెండు నుంచి మూడు గంటలు ఇక్కడ గోల్ఫ్ ఆడతాను. ఒక సహాయకుడు మాత్రమే నా వెంట ఉంటారు.

– విశ్వేశ్వరయ్య ప్రసాద్

10లో



దుర్గాఘాట్ వద్ద శనివారం భారీగా నిలిచిపోయిన వాహనాలు. (ఇన్‌సెట్‌లో) పటమట ఎన్టీఆర్ సర్కిల్‌లో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్

- విజయవాడలో రోడ్డెక్కాలంటే హడల్
- సిగ్నలింగ్ వ్యవస్థకు నిధులు ఇవ్వని ప్రభుత్వం
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- సంక్లిష్టంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య

పద్మవ్యూహం



సాక్షి, అమరావతిబ్యూరో : అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలు... రోడ్డు మధ్యలో చెవులకు చిల్లులు పడేలా హారన్ల మోత... ముక్కులు మూసుకుపోయి ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పొగ... ఇదీ ప్రస్తుతం విజయవాడలో రోడ్ల పరిస్థితి. దాదాపు అన్ని రోడ్లు పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్డెక్కాలంటేనే వాహనచోదకులు హడలిపోయే దుస్థితి ఏర్పడింది. రాజధానిగా అమరావతి ప్రకటన తర్వాత నగరంలో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. అయినా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. కనీస స్థాయిలో కూడా మౌలిక వసతులు కల్పనకు కృషిచేయడం లేదు. ట్రాఫిక్ విభాగానికి తగినంతమంది సిబ్బందిని కేటాయించడం లేదు. దీంతో నగర వాసులు, వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు.

సిగ్నలింగ్ వ్యవస్థ ఏదీ?

అర్బన్ మొబలైజేషన్ పథకం కింద 2015లో విజయవాడ నగరంలో ట్రాఫిక్‌పై సర్వే చేశారు. ఆ సర్వే ప్రకారం నగరంలో కొత్తగా 63చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసు విభాగం మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రతిపాదన పంపింది. నిబంధనల ప్రకారం నగరంలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం కార్పొరేషన్ బాధ్యత. నగరంలో 63చోట్ల సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.1.50కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కానీ, వీఎంసీ ఆ విషయాన్ని పట్టించుకోలేదు. ఒక్కచోట కూడా సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ అంశాన్ని హోంశాఖ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో నగర పోలీసులు దాతలను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాతల సహకారంతో నగరంలో 21 చోట్ల ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అవి కూడా పాక్షికంగానే పనిచేస్తున్నాయి. వాటికి బ్యాటరీ బ్యాకప్ లేదు. కరెంటు పోతే సిగ్నల్ లైట్లు పనిచేయవు. కొన్నింటికి టైమర్లు లేవు. మిగిలిన 42 ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేవు. అత్యంత రద్దీగా ఉండే ఆర్టీఓ ఆఫీసు జంక్షన్, ఎన్టీఆర్ సర్కిల్, గొల్లపూడి వై జంక్షన్ తదితర ప్రాంతాల్లో సగ్నిలింగ్ వ్యవస్థ లేకపోవడం గమనార్హం. సిగ్నలింగ్ వ్యవస్థ లేకపోవడంతో అక్కడ వాహనాలను ఆ జంక్షన్ల గుండా పంపించడం లేదు. చుట్టూ తిరిగి వెళ్లేలా వన్ వే ఏర్పాటు చేశారు. వాహనదారులకు విలువైన సమయం వృథా అవుతుండటంతోపాటు ఇంధన వ్యయం ఎక్కువ అవుతోంది.

అరకొర సిబ్బందితో అవస్థలు

ట్రాఫిక్ విభాగాన్ని సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 750మంది సిబ్బంది అవసరమని 2015లో అంచనా వేశారు. ప్రభుత్వం ట్రాఫిక్ విభాగానికి 550మంది సిబ్బందినే కేటాయించింది. అయినా ఆ మేరకు సిబ్బందిని పూర్తిగా నియమించలేదు. ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో కేవలం 255 మంది మాత్రమే ఉన్నారు. వారిలో కూడా 100మంది వరకు సీఎం, మంత్రులు పర్యటించే మార్గాల్లోనే విధుల్లో ఉంటున్నారు. దీంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ శాస్త్రీయంగా చేయలేకపోతున్నారు. బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రోడ్డు మినహా మిగిలిన ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బందే ఉండటంలేదు. పనిభారం వల్ల ఉన్న సిబ్బంది తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొద్ది రోజుల్లోనే నగరంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా గాడితప్పిపోతుందని ఓ అధికారి వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికైనా ట్రాఫిక్ క్రబద్ధీకరణకు సరైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



బందరు రోడ్డులో స్టేడియం వద్ద స్తంభించిన ట్రాఫిక్

సమస్యలు వింటూ.. పరిష్కారం సూచిస్తూ..



పొలాలను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

మచిలీపట్నం సబర్బన్ : మానవ వనరుల అభివృద్ధిలో అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నాపురం గ్రామంలో కలెక్టర్ శనివారం పర్యటించారు. సాయంత్రం ఆరు గంటల నుంచి గ్రామంలోని వీధివీధిలో పర్యటించి ప్రజలతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలు సూచిం చారు. గ్రామస్తులు తన దృష్టికి తెచ్చిన సమస్యలపై కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించారు. గ్రామానికి 520 ఎల్ఈడీ బల్బులు మంజూరు చేశారు. సీపీడబ్ల్యూఎస్ స్కీం ద్వారా తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి తాగునీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ టి.శ్రీనివాసరావును ఆదేశాలు జారీ చేశారు. గుండేరు డ్రెయిన్‌పై ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి సాగునీటి సమస్య పరిష్కరించేందుకు అంచనాలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలో సిబ్బంది కొరతపై డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆదివారం ఉదయానికి పాము కాటు మందు ఆసుపత్రిలో ఉంచాలని డీఎంఅండ్‌హెచ్ఓకు సూచిం చారు. ఎస్టీ కాలనీ చెరువు లీజు వివాదాన్ని పరిష్కరించాలని ఆర్డీవో పి.సాయిబాబును ఆదేశించారు. అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను, వికలాంగులకు ట్రైసైకిళ్లు మంజూరు చేయాలని డ్వామా పీడీ రాజగోపాల్‌ను ఆదేశించారు. తొలుత జెడ్పీ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ప్రసంగించారు. రాష్ట్రంలోనే తొలి సారిగా జిల్లాలోనే పల్లెనిద్ర ప్రారంభమైందన్నారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహంలో పల్లెనిద్ర చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.వి.వి.సత్యనారాయణ, తహసీల్దార్ బి.నారదముని, ఎంపీడీవో జి.వి.సూర్యనారాయణ, పలువురు అధికారులుపాల్గొన్నారు.

గురజాడ ఆడిటోరియాలు నిర్మించాలి : సుబ్బరాజు

విజయవాడ కల్చరల్ : ప్రతి మండల కేంద్రంలో గురజాడ అప్పారావు పేరుతో ఆడిటోరియాలు నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే, భారత సాంస్కృతిక, సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) జాతీయ అధ్యక్షుడు కె.సుబ్బరాజు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం రచించి 125 ఏళ్లు పూర్తయిందని, ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ కన్యాశుల్కం పూర్తి నాటికను నగరంలో ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఇస్కఫ్ ఆధ్వర్యాన ఆది, సోమవారాల్లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆడిలోరియంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.

దంపతుల ఆత్మహత్య.. అనాథలైన పిల్లలు


తల్లిదండ్రుల మృతితో విలపిస్తున్న స్నేహ, నవీన్, వంశీ


మృతుడు కన్నెగంటి దాసు,


మృతురాలు కన్నెగంటి బుజ్జి

నందిగామ : ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తలెత్తిన స్వల్ప వివాదానికి మనస్థాపం చెందిన భార్యాభర్తలు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు వదిలిన ఘటన చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కోనాయపాలెం గ్రామానికి చెందిన కన్నెగంటి దాసు(42), కన్నెగంటి బుజ్జి(38) భార్యాభర్తలు. వారికి 23 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి కుమార్తె స్నేహ, కుమారులు నవీన్, వంశీ ఉన్నారు. దాసుకు అరెకరం సొంత భూమి ఉంది. దానికి తోడు మరో మూడెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. కుటుంబ అవసరాలు, పిల్లల చదువు, వ్యవసాయం కోసం రూ.2 లక్షల వరకు అప్పు చేశారు. ఆ అప్పు విషయమై శుక్రవారం భార్యాభర్తల మధ్య వివాదం జరిగింది. మనస్థాపం చెందిన దాసు, బుజ్జి పురుగుల మందు తాగి మృతి చెందారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ దుర్గాప్రసాదరావు తెలిపారు. శనివారం మృతదేహాలకు నందిగామలో పంచనామా నిర్వహించారు.

అనాథలుగా మారిన పిల్లలు

తల్లిదండ్రుల ఆత్మహత్యతో ముగ్గురు పిల్లలు పెద్దదిక్కు కోల్పోయారు. దాసు కుమార్తె స్నేహ డిగ్రీ పూర్తి చేసింది. ఉన్నత చదువులు చదివించే ఆర్థిక స్థోమత లేక చదువు మానిపించి టైలరింగ్ నేర్పిస్తున్నారు. పెద్ద కుమారుడు నవీన్ ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. మూడో కుమారుడు వంశీ ప్రస్తుతం ఐటీఐ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇక తమకు దిక్కెవరంటూ వాపోతున్నారు. వారికి ప్రస్తుతం పెదనాన్న నతానియేలు దిక్కయ్యారు. ఆయన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడం గమనార్హం.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



పెడన : పెడన నడుపూరు మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో రైలు కింద పడి చనిపోయి ఉంటాడని రైల్వేకానిస్టేబుల్ కె శ్రీనివాసరావు తెలిపారు. వంటిపై ఎర్రగళ్ల చొక్క, కాకీరంగు ప్యాంటు ఉన్నాయని పేర్కొన్నారు. వయసు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు గుడివాడ రైల్వే ఎస్ఐకు నేరుగా లేదా, 94906 17075 నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి



ఇబ్రహీంపట్నం : ఎన్టీటీపీఎస్‌లో పనిచేస్తున్న కార్మికుడు అనుమానాస్పద స్థితిలో శనివారం మరణించాడు. కొత్తగా కడుతున్న ప్లాంట్ పనుల్లో ఒడిశాకు చెందిన కేలరాణ (48) పనిచేస్తున్నాడు. అతను పనిచేస్తున్న ప్రాంతం వద్ద మృతిచెంద పడివుండటాన్ని తోటి వర్కర్లు గుర్తించి యాజమాన్యానికి సమాచారం అందజేశారు. అనంతరం మృత దేహాన్ని ఎవరికీ అనుమానం రాకుండా గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి ఒడిశాకు తరలించేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు గొలపూడిలోని వైద్యశాలకు వెల్లి శవపంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

లారీ ఢీకొని విశ్రాంత ఉద్యోగి మృతి


మృతి చెందిన మోహన్‌రావు

కంకిపాడు (పెనమలూరు) : లారీ ఢీకొని విశ్రాంత ఉద్యోగి మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన కంకిపాడులో జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని మంతెన గ్రామానికి చెందిన వీరంకి మోహన్‌రావు (70) విశ్రాంత రైల్వే ఉద్యోగి. తెన్నేరులోని ఓ ప్రైవేటు కాన్వెంట్‌లో పనిచేస్తున్న తన కోడలు వెంకటలక్ష్మిని ద్విచక్రవానంపై ఎక్కించుకుని ఉయ్యూరు వైపు వెళ్తుండగా విజయవాడ నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్న లారీ కంకిపాడు సెంటరులో ఢీకొట్టింది. లారీ వెనుక చక్రాల కింద మోహన్‌రావు పడి తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందారు. మోహన్‌రావు కోడలు రోడ్డుకు ఎడమచేతి వైపు పడటంతో స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఎస్ఐ హనీష్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి, లారీని పోలీసుస్టేషన్‌కి తరలించారు. లారీ డ్రైవరు పరారీలో ఉన్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హనీష్ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

విస్సన్నపేట (తిరువూరు): లారీ ఢీకొట్టడంతో బైక్‌పై వెళుతున్న యువకుడు తీవ్రంగా గాయపడి మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి విస్సన్నపేట మండలం, తెల్లదేవరపల్లి తండా స్టేజీ వద్ద జరిగింది. తెల్లదేవరపల్లి దళితవాడకు చెందిన బొల్లిపోగు రాజు అలియాస్ ఏలేష్(25) ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. లారీ అతని మీదుగా వెళ్లడంతో తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మృతదేహాన్ని తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కల్తీ ఆహార పదార్థాలపై దాడులు నిర్వహించండి

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

చిలకలపూడి (మచిలీపట్నం) : జిల్లాలో కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు, తయారీ కేంద్రాలపై విస్తృత దాడులు నిర్వహించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. జెడ్పీ సీఈఓ చాంబర్‌లో ఫుడ్, విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తూనీకలు కొలతలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రేషన్‌దుకాణాలు, పెట్రోల్ బంకులు, స్వీట్ షాపులు, బేకరీలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలన్న ఉద్దేశంతో అధికారులతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో తూనికలు, కొలతల ఆధ్వర్యంలో 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. విజయవాడలోని మాచవరంలో నెయ్యిలో సన్‌ఫ్లవర్ ఆయిల్ కలిపి అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశామన్నారు. సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్డీఓలు తనిఖీలు చేసి ఆవరణలో అపరిశుభ్రంగా ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్ఓ జి.నాగేశ్వరరావు, జెడ్పీ సీఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రవాణాశాఖ ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్

విజయవాడ : నగరంలో రవాణా శాఖ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి జాతీయ రహదారులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించి రాకపోకలు సాగిస్తున్న వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. కొన్నింటిని సీజ్ చేశారు. ఈ క్రమంలో గ్రానైట్ లోడుతో వరంగల్ నుంచి ఒంగోలు వెళ్తున్న లారీలో అధిక లోడు ఉండటంతో సీజ్ చేశారు. ఆ వాహనాన్ని కామినేని హాస్పిటల్ సమీపంలోని వంద టన్నుల కాటా వద్దకు తరలించి బరువును తూకం వేశారు. 49 టన్నులు మాత్రమే లోడుచేయాల్సిన లారీలో వంద టన్నుల గ్రానెట్ తరలిస్తున్నారు. 46 టన్నుల అధిక లోడు ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారించి కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా పొట్టిపోడు టోల్‌గేట్ వద్ద విశాఖ నుంచి గుంటూరు వెళుతున్న న్యూమార్నింగ్ స్టార్ బస్సును రవాణా అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారు. టాక్స్ చెల్లించకుండా నడుస్తున్న 4 మాక్సీ క్యాబ్‌లను కూడా సీజ్ చేశారు. డీటీసీ ఇ.మీరాప్రసాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కాశీ విశ్వేశ్వరరావు, గౌరీ శంకర్, బి.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు స్పెషల్ డ్రైవ్‌ల ద్వారా తనిఖీలు నిర్వహించారు.


తరచు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తాం

తరచు జాతీయ రహదారులపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని డీటీసీ ఇ.మీరాప్రసాద్ 'సాక్షి'కి చెప్పారు. విజయవాడ నగరంలో జాతీయ రహదారులపై వెళ్లే ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై తనీఖీలు చేపడుతున్నామని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు బస్సులను సీజ్ చేసి చట్ట ప్రకారం జరిమానా విధిస్తామన్నారు.

చేపపిల్లలపై విషప్రయోగం



ఇబ్రహీంపట్నం (మైలవరం) : మండలంలోని ఈలప్రోలు గ్రామంలోని చెరువులో చేపపిల్లలపై విషప్రయోగం జరిగింది. 7 టన్నుల చేపపిల్లలు చనిపోయాయి. ఈ ఘటనపై దళితవాడ ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు మిర్యాల లక్ష్మణరావు శనివారం విలేకరులతో మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం సొసైటీ నిధులతో 7 టన్నుల చేపపిల్లలను తీసుకొచ్చి చెరువులో వదిలామని తెలిపారు. దళితులంటే గిట్టని కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన నాయకులు చెరువులో విషప్రయోగం చేశారని ఆరోపించారు. చేప పిల్లలు చనిపోవడంతో సొసైటీకి సుమారు రూ.10 లక్షల నష్టం వచ్చిందని వివరించారు.



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	12-08-17	17-08-17
శ్రీనివాస	12-08-17	17-08-17
కనకదుర్గ	12-08-17	17-08-17
శ్రీవాణి	12-08-17	17-08-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	12-08-17	17-08-17
శివశివాణి	12-08-17	17-08-17

ఈ రోజు

విద్యుత్ బిల్లుల చెల్లింపు...

కైకలూరు : మండలంలో ఆలపాడు, సోమేశ్వరం గ్రామాలలో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎ.వి.ఎల్.శ్రీనివాసరావు చెప్పారు.

మండవల్లి: మండలంలోని భైరవపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.

ముదినేపల్లి రూరల్ : ముదినేపల్లి వార్పు రోడ్డులో ఉదయం 9గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.

వీఐపీ డైరీ

కైకలూరు : ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ విజయవాడలో జరగనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	:	లై
విజయలక్ష్మి	:	జయజానికి నాయక
మాగంటి	:	ఓ రాజు ఓ మంత్రి

ముదినేపల్లి:

పూర్ణిమా థియేటర్	:	జయజానికి నాయక

అర్హులకు రుణాలు దక్కేనా?

ముదినేపల్లి రూరల్ : వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు అర్హులకు అందని ద్రాక్షగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇవ్వాల్సిన రుణాలు అనర్హుల పాలవుతున్నాయి. ఇస్తున్న రుణాలైనా పూర్తి స్థాయిలో సద్వినియోగం కావడం లేదనే ఆరోపణలొస్తున్నాయి. బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్ల రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది. నియోజకవర్గంలో నిరుద్యోగులకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో రుణాలు మంజూరుకు ఈనెలలో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఈ సారైనా అర్హులకు రుణాలు దక్కుతాయా లేదా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

- జన్మభూమి కమిటీలదే పెత్తనం
- అధికార పార్టీ కార్యకర్తలకే అందలం
- లబ్ధిదారులకు డబ్బులివ్వని బ్యాంకర్లు
- మారిన నిబంధనలతో మరీ గడ్డుకాలం



రుణాల ఇంటర్వ్యూలకు వెల్లువెత్తిన అభ్యర్థులు(ఫైల్)

జన్మభూమి కమిటీలదే శాసనం

వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల కోసం గతేడాది నోటిఫికేషన్లు జారీచేసి దరఖాస్తులు స్వీకరించారు.నియోజకవర్గంలో వేలాది మంది ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రుణాలకు అర్హులను ఎంపిక చేయడంలో జన్మభూమి కమిటీ సభ్యులే కీలక పాత్ర పోషించారు. దీంతో అధికార పార్టీ నేతల అండదండలున్న వారుమాత్రమే లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. అన్ని అర్హతలున్న నిరుద్యోగులు మాత్రం మచ్చుకైనా ఎంపిక కాలేదు. కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు వెల్లువెత్తినా నామమాత్రంగానే రుణాలు మంజూరయ్యాయి. ఎంపికైన పలువురికి ఇప్పటి వరకూ రుణాలు మంజూరు కాకకపోవడమే అక్రమాలకు నిదర్శనమని బాధితులు ఆరోపిస్తున్నారు.


బ్యాంకర్ల నిర్లిప్తత

లాభార్జనే ధ్యేయంగా బ్యాంకుల నిర్వహణ జరుగుతుంది. సామాజిక బాధ్యతగా కార్పొరేషన్ల రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం చూపుతున్నాయనే విమర్శలొస్తున్నాయి. జన్మభూమి కమిటీ సభ్యులు ఎంపికచేసిన వారికి సైతం రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు అనేక కొర్రీలు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

మారిన నిబంధనలు

గతంలో ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేసిన వెంటనే బ్యాంకర్లు లబ్ధిదారులకు ఇచ్చేవారు. సబ్సిడీ కోసమే పలువురు రుణాలు పొందుతున్నట్లు ప్రభుత్వం భావించి కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. వీటి ప్రకారం లబ్ధిదారుడు దరఖాస్తులో పేర్కొన్న విధంగా యూనిట్ ఏర్పాటు చేసి మూడేళ్లపాటు రుణానికి సరిపడా వాయిదాలు నెలనెలా చెల్లిస్తేనే సబ్సిడీ చేతికందుతుంది. ఇటు సబ్సిడీరాక అటు బ్యాంకుల తరపున రుణం మంజూరు కాక యూనిట్లు ఏ విధంగా నెలకొల్పుతారో ప్రభుత్వానికే తెలియాలి.

రుణం చేతికందలేదు



కాపు కార్పొరేషన్ రుణం పొందడానికి గతేడాది లబ్ధిదారునిగా ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ప్రభుత్వం తరపున సబ్సిడీ సొమ్ము బ్యాంకులో జమ కాలేదు. దీనికోసం కాళ్లరిగేలా బ్యాంకు, కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.

– తుమ్మల లక్ష్మణస్వామి, లింగాల

పాఠశాలల్లో ఆట స్థలాలేవి?

కానుకొల్లు(మండవల్లి) : మండలంలోని పలు పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు లేక విద్యార్థులు ఆట,పాటలకు దూరమవుతున్నారు. ప్రస్తుతం చదువుతోపాటు క్రీడలూ భాగమయ్యాయి. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఉద్యోగాలు సైతం వరిస్తుండడంతో క్రీడలపై నానాటికీ మక్కువయ చూపుతున్నారు. దీంతో చిరుప్రాయం నుంచి ఆటల్లో ప్రావీణ్యం ఉండే విధంగా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. అయినప్పటికీ పాఠశాలల్లో ఆట స్థలాలు ఏ మాత్రం లేకపోవడంతో విద్యార్థులు ఆటలు ఆడే అవకాశం ఉండడం లేదు.కానుకొల్లు జెడ్పీ పాఠశాల, లోకుమూడి జెడ్పీ పాఠశాలల్లో క్రీడా స్థలాలు లేవు. ఈ కారణంగా ఈ పాఠశాలల్లో విద్యార్థులు ఆటలు ఆడడానికి వీలులేక నానా అవస్థ పడుతున్నారు. కానుకొల్లు హైస్కూల్‌లో పాఠశాల భవనం ముందు స్థలం పల్లంగా ఉంటుంది. వర్షం కురిస్తే ఇది బురదమయంగా ఉంటుంది. దీంతో కనీసం బయట కాలుమోపడానికి కూడా అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో విలువైన బాల్యాన్ని క్రీడలు లేకుండానే గడిపేస్తున్నారు. లోకుమూడి జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ భవనం ముందు, పక్కన ఏ మాత్రం ఖాళీస్థలం లేదు. దీంతో ఇక్కడ విద్యార్థులు ఆటలు ఆడే అవకాశాన్ని చేజార్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఆటలు ఆడడానికి క్రీడా ప్రాంగణాలు కేటాయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



క్రీడా ప్రాగణంలేని కానుకొల్లు పాఠశాల

వృద్ధులకు వైద్య పరీక్షలు



తామరకొల్లు (కైకలూరు) : మండలంలోని తామరకొల్లు మథర్ థెరిస్సా వృద్ధుల సేవా సంఘం కార్యాలయం వద్ద కైకలూరుకు చెందిన లిటిల్ సపోర్టు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు శనివారం జరిగాయి. గ్రామానికి చెందిన 50 మంది వృద్ధులకు కలిదిండి శ్రీనివాస నర్సింగ్ హోం డాక్టరు త్రివేణి పరీక్షలు చేశారు. లిటిల్ సపోర్టు సభ్యులు ఆర్థిక సాయంతో ఉచిత మందులు అందించారు.ఆర్గనైజషన్ సభ్యులు మాట్లాడుతూ ఏడాదిన్నరగా ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లిటిల్ సపోర్టు సభ్యులు ఉమా, కుమార్, శ్యామ్, శ్రీలేఖ, రమ్య, లావణ్య, రాజు, మథర్ థెరిస్సా సేవా సంఘం నిర్వాహకులు రఫాయేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

మండవల్లి : వాహనదారుల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఎ.మణికుమార్ తెలిపారు. మండలంలోని లోకుమూడి సెంటర్ వద్ద ఆయన శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధిక లోడ్ వేసినా, లైసెన్స్ లేకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్‌లేని వాహనాలకు జరిమానా విధించారు. కేసులు నమోదు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు.

‘బెల్టు’ బాబుల తాట వలుస్తాం



ముదినేపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో విద్యార్థులకు అక్రమ మద్యంపై వివరిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ



బెల్టుషాపులు నిరోధించాలని ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది



మండవల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది

కైకలూరు/ముదినేపల్లి రూరల్ : మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తే బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీషీట్లు తెరుస్తామని ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్, ఎక్సైజ్ ఎస్ఐ దుర్గాంజనరావు హెచ్చరించారు. శనివారం మద్యం విక్రయాలు, వినియోగంపై ముదినేపల్లిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో బెల్టు దుకాణాలు పూర్తిగా నిర్మూలించామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే 24 గ్రామాల్లో అవగాహన

> **ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది ర్యాలీలు**

సదస్సులు నిర్మూలించినట్లు చెప్పారు. బెల్టు షాపులు లేదా ఇతర మార్గాల్లో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే సమాచారమందించాలని ప్రజలను కోరారు. వీరికి మద్యం సరఫరా చేసిన షాపుల లైసెన్సు రద్దు చేస్తామన్నారు. స్థానిక వైకూడలిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ముదినేపల్లి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అక్రమ మద్యంపై దుర్గాంజనరావు వివరించారు. ఎక్సైజ్ సిబ్బంది గణపతి భాస్కరరెడ్డి, రమేష్‌గౌడ్, నాగార్జున, నాగరాజు పాల్గొన్నారు.

కఠిన చర్యలే

మండవలి: బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి. జయరామ్ హెచ్చరించారు మండవల్లిలో ర్యాలీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనూ బెల్టుషాపులు నిర్వహించరాదన్నారు.బెల్టుషాపుల సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

హక్కులు హరిస్తే సహించం



సంఘం నేతలకు వివరిస్తున్న ముదినేపల్లి రైతులు

ముదినేపల్లి రూరల్ : రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కును హరిస్తే చూస్తూ ఊరుకోబోమని పౌర హక్కుల సంఘం నేతలు హెచ్చరించారు. ముదినేపల్లి, దేవరం గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వుతున్న రొయ్యల చెరువుల కోసం వేస్తున్న ఉప్పునీటి బోర్లను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేష్, జిల్లా కార్యదర్శి కొండలరావు, సీపీఎం నేతలు శనివారం పరిశీలించారు. గ్రామానికి ఆనుకుని చెరువు తవ్వి ఉప్పునీటి బోర్లు వేస్తున్నందున తాగునీరు, పర్యావరణం కలుషితమవుతుందంటూ దేవరం దళితులు ఆరోపించారు. స్పందించిన నేతలు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును హరించే అధికారం ఎవరికీ లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు ఇలాంటి చెరువులు ధ్వంసం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే న్యాయపరమైన పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సీపీఎం నేతలు ఆర్.సి.పి రెడ్డి, మురాల రాజేష్ మాట్లాడుతూ చెరువుల తవ్వకాల వల్ల దళితులే బాధితులుగా మారుతున్నారన్నారు. ఇకముందు ఉద్యమాలు మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఎస్ఐ వి.రాజేంద్ర ప్రసాద్ సంఘం నేతలతో మాట్లాడారు.

పదిమంది జూదరుల అరెస్టు

కైకలూరు : స్థానిక ఏలూరురోడ్ శ్యాంప్ డ్రెయిన్ గట్టుపై గుట్టుగా పేకాట ఆడుతున్న 10 మంది పేకాట రాయుళ్లను కైకలూరు టౌన్ ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20వేల 170ను స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

భూముల వివరాలు ప్రకటించాలి

ముదినేపల్లి రూరల్ : గ్రామాల వారీగా మండలంలోని ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు గ్రామ సభల్లో ప్రకటించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మూకల నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. ముదినేపల్లిలో శనివారం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములన్నీ బడా బాబులకు అన్యాక్రాంతం చేశారన్నారు. దీనివల్ల పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ గ్రామసభల్లో వీటి వివరాలు బహిర్గతం చేయాలన్నారు. దీనిపై కలెక్టర్‌కు వినతిపత్రం పంపుతామని తెలిపారు.

పథకాలను ఉపయోగించుకోండి

ముదినేపల్లి రూరల్ : బీసీ కార్పొరేషన్ అమలు చేస్తున్న వివిధ పథకాలను పేదలు,నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొల్లా వెంకన్న కోరారు. ముదినేపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఉపాధి కోసం రూ.లక్ష సబ్సిడీతో రుణం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. బీసీ విద్యార్థులకు విద్యోన్నతి పథకం పేరుతో సాయమందిస్తున్నట్లు చెప్పారు. సివిల్స్ పరీక్షల శిక్షణకు నెలకు రూ.10వేల వంతున ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులు సంఘంగా ఏర్పడి నమోదు చేసుకుంటే రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.

ఐసీడీఎస్ భవనం ప్రారంభానికి సిద్ధం



నిర్మాణం పూర్తి చేసుకుంటున్న ఐసీడీఎస్ భవనం

మండవల్లి : మండవల్లి ఐసీడీఎస్ కార్యాలయ భవన నిర్మాణం ఎట్టకేలకు పూర్తికావచ్చింది. పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ భూమిపూజ చేశారు. దీని నిర్మాణానికి రూ. 53 లక్షలు మంజూరు చేశారు. మధ్యలో నిధులు లేక కొన్నాళ్లు పనుల్లో జాప్యం జరిగింది. గడువులో పనులు పూర్తికాలేదు. దీంతో మళ్లీ గడువు పొడిగింపుపై ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తీసుకొచ్చి పనులు నిర్వహిస్తున్నారు.

రెండు మండలాలకు ఒకే కార్యాలయం

మండవల్లి, ముదినేపల్లి రెండు మండలాలకు మండవల్లిలో ఐసీడీఎస్ కార్యాలయం ఉంది. సీడీపీవోగా రాజేశ్వరి విధులు నిర్వహిస్తున్నారు. ఈమె మండవల్లి కార్యాలయంలో ఉంటారు. ప్రస్తుతం ఇది అద్దె భవనంలో కొనసాగుతుంది. చాలీచాలని ఇరుకు గదులతో ఉండడంతో అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశాలు నిర్వహించడానికి పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యాలయ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురు చూపు చూస్తున్నారు. త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై పీఆర్ ఏఈ బండారు వెంకటేశ్వరరావును వివరణ కోరగా ఇంకా నెల రోజుల్లో నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు.

అమృత్ ఇళ్లు ఎప్పటికిస్తారు?

గుడివాడ : గుడివాడ పట్టణంలో నిర్మించనున్న అమృత్ ఇళ్లు ఎప్పటికి పూర్తవుతాయో మున్సిపల్ పాలక వర్గం, కమిషనర్ పేదలకు స్పష్టం చేయాలని సీపీఎం గుడివాడ డివిజన్ కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పేదలకు ఇళ్లు ఇవ్వాలని గత ప్రభుత్వం 70 ఎకరాల భూమిని సేకరించిందని, అయితే ఆ భూమిలోనే నేటి బీజేపీ , టీడీపీ ప్రభుత్వాలు జీప్లస్‌త్రీ నిర్మాణాలను కట్టి పేదలకు ఇస్తామని హామీ ఇచ్చాయన్నారు. అదే విధంగా లబ్ధిదారుల నుంచి డీడీల రూపంలో కట్టించుంటున్నారని, అయితే ఎప్పటిలోగా వాటిని లబ్ధిదారులకు అందిస్తారో స్పష్టంగా తెలపాలన్నారు. సీపీఎం నేత కె.సుబ్బారావు పాల్గొన్నారు.

పొలం వివాదంలో ఏడుగురికి గాయాలు

కుదరవల్లి(నందివాడ) : పొలం వివాదం కారణంగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఏడుగురికి గాయాలయిన సంఘటన మండలంలోని కుదరవల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుదరవల్లి గ్రామానికి చెందిన గుజ్జుల మోజేష్‌కు, పశ్చిమగోదావరి జిల్లా, పెదపాడు మండలం, రాళ్లపల్లివారిపాలెం గ్రామానికి చెందిన పండు రాజుకు కొంత కాలంగా పొలం విషయంలో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇద్దరూ కోర్టుకు వెళ్లారు.అయితే శుక్రవారం రాత్రి గుజ్జుల మోజేష్, అతని భార్య సుధారాణి, తండ్రి నాగభూషం, తల్లి కనకమ్మపై పండురాజు, భార్య సూర్యలక్ష్మి, తండ్రి మోహనరావు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువర్గాల వారికి తీవ్ర గాయాలయ్యాయి.

అటెన్షన్ ప్లీజ్

వంతెన గతి ఇంతేనా?



మండలంలోని అయ్యవారిరుద్రవరం గ్రామంలో శ్యాంప్ డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన పూర్తిగా దెబ్బతింది. వంతెన దిమ్మలు పొడైపోయాయి. రెండువైపులా రెయిలింగ్ దెబ్బతింది. దీంతో వాహనదారులు, పాదాచారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఏమాత్రం వాహనదారులు ఏమరుపాటుతో ఉన్నా వాహనం డ్రెయిన్‌లోకి జారిపడే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దెబ్బతిన్న వంతెన అభివృద్ధి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.


-మండవల్లి

స్పందించాల్సిన అధికారి
ఇందిరప్రియదర్శిని, డ్రెయినేజీ ఏఈ,
7675989585

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం ఆగస్టు 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు అందు బాటులో ఉన్నాయి.
- **గదులు :** అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులో ఉన్నాయి.
- **అర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెల లో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావాలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాదపద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టు మెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

పంచాయతీ కార్యదర్శులపై కర్రపెత్తనం సహించం

కొత్త శ్రీనివాసరావు

విజయవాడ రూరల్ (మైలవరం) : పంచాయతీ కార్యదర్శులపై కర్రపెత్తనం చేయాలని చూస్తే సహించేది లేదని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ సమావేశం హాలులో జిల్లా పంచాయతీ కార్యద ర్శుల, పంచాయతీ ఉద్యోగుల సమావేశం జరి గింది. సంఘం విజయవాడ డివిజన్ అధ్యక్షుడు గరిమెళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథి కొత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 970 పంచాయతీలకు 359 మందే కార్యదర్శులు ఉన్నారని తెలిపారు. ఒక్కక్కరు మూడు పంచాయతీలకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని, వారిపై ఎంపీడీ ఓలు, రెవెన్యూ అధికారులు కర్ర పెత్తనంతో ఇబ్బందిపెట్టడం భావ్యంకాదని సూచించారు. డ్రాయింగ్ అధికారులైన ఎంపీడీఓలు తమప రిధిలో విధులు చూసుకోవాలని, లేని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు.

హ్యాపీ సండేపై ఆగ్రహం

ప్రతి ఆదివారం హ్యాపీ సండే నిర్వహించడం ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని పలువురు కార్య దర్శులు సమావేశం దృష్టికి తెచ్చారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తే తమకు సెలవులు వద్దా అని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ వీలు ఉంటేనే హ్యాపీ సండే నిర్వహించాలని సూచిం చారు. సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి బి.ఎస్.ఆ ర్.ఆంజనేయులు, కోశాధికారి కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు దాసు, రాష్ట్ర నాయకుడు జి.బి.టి.రమణ తదితరులు పాల్గొన్నారు.

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం నంద్యాలలో పర్యటిస్తారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు విజయవాడ, రాజమండ్రిలో పర్యటిస్తారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయ వాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మచిలీపట్నంలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు ఢిల్లీలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయు లు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్య నారాయణ మచిలీపట్నంలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారు జామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గ మ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గ మాల పూజ, ఉదయం 6 గంటలకు యాగ శాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమా ర్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజచేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివే దన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	82, 89, 99
చికెన్ విత్ స్కిన్	:	158
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	168

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.48

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు/విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

34.4°/26.2° 32.4/25.9

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2




మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

'బందరు పోర్టు'తో బంతాట!

- గుడివాడ వాసి గూటికి బందరు పోర్టు నిర్మాణం?
- ఆగస్టు 31తో ముగియనున్న భూ సమీకరణ నోటిఫికేషన్ గడువు
- నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకోనున్న నవయుగ?
- సీఎంకు సన్నిహితుడైన గుడివాడ వ్యక్తికి కట్టబెట్టేందుకు పావులు



పోర్టు భూములు

సాక్షి, మచిలీపట్నం :

బందరు పోర్టుకు భూ సమీకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ గడువు ఈ నెల 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో నోటిఫికేషన్‌ను పునరుద్ధరిస్తారా? లేక భూ సేకరణకు వెళతారా? అన్న చర్చ సాగుతున్న తరుణంలో ప్రస్తుతం మరో అంశం తెరమీదకు వచ్చింది. నవయుగ సంస్థ నోటిఫికేషన్ గడువు ముగియగానే తప్పుకోవాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం. ఆ స్థానంలో గుడివాడ కు చెందిన, సీఎంకు అత్యంత నమ్మకమైన ఓ వ్యక్తికి పోర్టు నిర్మాణ కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిసింది. దీంతో ఆ వ్యక్తి ఎవరన్న ఉత్కంఠ నెలకొంది.

ఎల్‌అండ్‌టీ కంపెనీకి చుక్కెదురేనా?

రెండు నెలల క్రితం నవయుగ సంస్థ తప్పుకుంటే పోర్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఎల్‌అండ్‌టీ కంపెనీకి అప్పగించాలనుకున్నారు. చర్చలు కూడా జరిగాయి. చివరకు ఎల్‌అండ్‌టీ కంపెనీ స్థానంలో గుడివాస వాసి తెరపైకి వచ్చారు.

ఆది నుంచి వెనకడుగు వేస్తున్న నవయుగ

పోర్టు నిర్మాణం మొదట మైటాస్ కంపెనీకి అప్పగించారు. ఆ తర్వాత నవయుగ తెరమీదకు వచ్చింది. పోర్టుకు 5,300 ఎకరాల భూమిని సేకరించి నవయుగ సంస్థకు అప్పగించేందుకు కాకినాడ పోర్టు అధికారులు సిద్ధమయ్యారు. అందులో 3,104 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూముల సమీకరణ ప్రక్రియ ముగిసింది. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసి కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. 14,427 ఎకరాల ప్రైవేటు పట్టా భూములను సమీకరించారు. ఈ భూములకు సంబంధించి కొంత మందికి మాత్రమే కౌలు చెల్లించడం, భూ సమీకరణ సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇతర ప్రాంతాల్లో భూములు చూపించకపోవడం తదితర కారణాల దృష్ట్యా పోర్టు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిన విషయం తెలిసిందే.

భూములున్నా నిర్మాణంపై నిరాసక్తత

ఇప్పట్లో పోర్టు ప్రక్రియ మొదలయ్యే సూచనలు కనబడటం లేదనుకున్న నవయుగ సంస్థ పోర్టు నిర్మాణం నుంచి తప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రస్తుతం పోర్టు నిర్మాణానికి అవసరమైన 3,104 ఎకరాల భూమి కాకినాడ పోర్టు అధికారుల వద్ద సిద్ధంగా ఉంది. అయితే ఆ భూమిని నవయుగ సంస్థ పోర్టు అధికారుల నుంచి తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇటీవల జిల్లా మంత్రి, ఎంపీలు భూ సమీకరణకు స్పందన రావడం లేదని, భూ సేకరణ ద్వారా ముందుకెళ్లాలని, అందుకు రూ.700 కోట్లు అవసరమని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే అన్ని నిధులు అసాధ్యమని సీఎం తేల్చిచెప్పేశారు. ప్రైవేటు భూముల విషయంలో స్పష్టత లేకపోవడం, బీనామీల పేర్లతో ఉన్న భూములు ఇచ్చేందుకు టీడీపీ నాయకులెవరూ ముందుకు రాకపోవడంతో పోర్టు పనులు ఇప్పుడే మొదలయ్యే సూచనలు లేవనుకున్న నవయుగ సంస్థ తప్పుకోవాలని నిర్ణయించుకుంది. కాకినాడ పోర్టు అధికారుల వద్ద ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను తమకు ఇవ్వకుండా ఉండేలా పోర్టు అధికారులపై కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలున్న ఓ వ్యక్తి ద్వారా కాకినాడ పోర్టు అధికారులపై తరచూ ఒత్తిడి పెంచుతూ వస్తోందని, ఈ కారణంగానే పోర్టు అధికారులు నవయుగకు భూములు అప్పగించలేదన్నది వినవస్తోంది.

మాటలతోనే కాలయాపన

టీడీపీ అధికారంలోని వస్తే 6 నెలల్లో పోర్టు పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ శంకుస్థాపన దశ దాటలేదు. దీనికి తోడు నిధుల లేమి, భూ సేకరణలో నెలకొంటున్న అడ్డంకులతో పోర్టు నిర్మాణంపై బందరు ప్రజలు ఆశలు వదులుకున్నారు. పోర్టు వస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందనుకుంటే బాలారిష్టాలను సైతం దాటే పరిస్థితుల్లో కనబడటం లేదు.

టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ



కీసర టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

నందిగామ/ కంచికచర్ల : నాలుగు రోజుల పాటు వరుసగా సెలవులు రావటంతో కంచికచర్ల మండలం కీసర స్వర్ణ టోల్‌గేట్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి నుంచి వాహనాల రద్దీ అధికమైంది. రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, ఆగస్టు 15 నేపథ్యంలో వరుస సెలవులు వచ్చాయి. దీంతో హైదరాబాద్ ప్రాంతం నుంచి గ్రామాలకు తరలివెళ్లే వారి సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. వాహనాలు అధిక సంఖ్యలో తరలివస్తుండటంతో హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు వెళ్లే కౌంటర్లు ఏ సమయంలో చూసినా రద్దీగా ఉంటున్నాయి. దీనిపై స్వర్ణ టోల్‌వేస్ మేనేజర్ మాదల జయప్రకాష్‌ను ప్రశ్నించగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు అత్యధికంగా కార్లు రావటం జరిగిందన్నారు. నిత్యం 10 వేల వాహనాల వరకు విజయవాడ వైపు వెళ్లేవని,సెలవులతో మరో 5 వేల వాహనాల వరకు అదనంగా వచ్చాయన్నారు.

విజయవాడ పప్పుకు జగన్‌ను విమర్శించే స్థాయా?



మాట్లాడుతున్న కర్నాటి రాంబాబు

వైఎస్సార్ సీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు కర్నాటి రాంబాబు

విజయవాడ : నేర చరిత్రకు కేరాఫ్ అడ్రస్ దేవినేని కుటుంబమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు కర్నాటి రాంబాబు విమర్శించారు. స్పష్టంగా పదాలు పలకలేని దేవినేని అవినాష్‌కు ప్రతిపక్ష నేత, ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎక్కడిదన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా మంత్రి దేవినేని ఉమా, దేవినేని అవినాష్ వ్యవహరిస్తున్నారన్నారు. ఆంధ్ర పప్పు నారా లోకేష్ అయితే.. విజయవాడ పప్పు దేవినేని అవినాష్ అని అభివర్ణించారు. ఎర్రమట్టి, ఇసుక మాఫియాకు కేరాఫ్ అడ్రస్ అయిన మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు చరిత్ర అందరికీ తెలిసిందేనన్నారు. దేవినేని ఉమా, మాటలు సరిగా రాని దేవినేని అవినాష్ వెంటనే జగన్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి మాట్లాడుతూ టీడీపీలో నేతలంతా నేరచరిత్ర ఉన్నవారేనన్నారు. నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అక్కపెద్ది శ్రీనివాస్, అజీజ్, చెన్ను సురేష్, అశోక్, రహీం, జలసూత్రం శ్రీను, శ్యామ్, ధర్మతేజ పాల్గొన్నారు.

మరణంలోనూ జీవం

వంద మంది శత్రువులను చంపితే వీరుడంటారు..అదే ఒక్కరి ప్రాణాలు కాపాడితే దేవుడంటారు..ఇది బాహుబలి -1 సినిమాలో డైలాగ్..అవును కనీసం ఒక్కరి ప్రాణాలనైనా కాపాడే అవకాశం దేవుడు మనకిచ్చాడు. అవయవదానం రూపంలో ఈ అపురూప భాగ్యాన్ని ప్రసాదించి మనలో కొలువై ఉన్న మానవత్వపు దేవుడిని మేల్కొలపమంటున్నాడు. జీవిత చరమాంకంలో మిణుకుమిణుకుమంటున్న ఆశలకు అవయవదానమనే ఊపిరిపోసి ప్రాణదీపం వెలిగించమంటున్నాడు. వారిపైనే ఆధారపడిన కుటుంబాల గుండెల్లో కలకాలం నిలిచిపొమ్మని ఆశీర్వదిస్తున్నాడు. నేడు ఆర్గాన్ డే సందర్భంగా మనమూ అవయవదానం చేద్దాం..మరణానంతరమూ జీవిద్దాం


జీజీహెచ్‌లో గుండె ఆపరేషన్ చేస్తున్న వైద్యులు (ఫైల్)


జీజీహెచ్‌లో గుండె మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తున్న వైద్య బృందం

- అవయవదానంపై అవగాహన అంతంతమాత్రమే
- జీజీహెచ్‌లో తొలి గుండెమార్పిడి ఆపరేషన్
- అవయవాల కోసం ఎదురుచూస్తున్న బాధితులు

గుంటూరు మెడికల్:

అవయవదానంతో మరణంలోనూ జీవించవచ్చు.వివిధ రకాల వ్యాధులు, రోడ్డు ప్రమాదాల కారణంగా జీజీహెచ్‌లో ప్రతి రోజూ పది మందికిపైగా మరణిస్తున్నారు. ఇలా మరణిస్తున్న వారి కుటుంబాల్లో ఎక్కువ మందికి అవయవదానంపై అవగాహన లేదు. దీంతో భౌతికకాయాలను ఖననం లేదా దహనం చేస్తున్నారు. విలువైన అవయవాలను మంటగలిపేస్తున్నారు. ప్రతి ఒక్కరూ గుండె, కిడ్నీలు, కళ్లు, లివర్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాసిస్ అవయాలను దానం చేయొచ్చు. ప్రతి ఏటా ఆగస్టు 13న ఆర్గాన్ డొనేషన్ డే నిర్వహిస్తున్నారు.

అధికారికంగా 385 మంది ఎదురుచూపులు...

రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ కేంద్రంగా 2015 నుంచి జీవన్‌ధాన్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ద్వారా దాత నుంచి అవయవాలు సేకరించి అవసరమైన వారికి అమరుస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 330 మంది కిడ్నీ మార్పిడి, 46 మంది లివర్ మార్పిడి, 9 మంది గుండె మార్పిడి ఆపరేషన్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సకాలంలో వీరికి అవయవాలు అందకపోతే మరణించే అవకాశముంది. ఇప్పటి వరకు 87 మంది అవయవాలను దానం చేసినట్లు జీవన్‌ధాన్ సీఈవో డాక్టర్ గాదె కృష్ణమూర్తి తెలిపారు. కిడ్నీలు 152, లివర్‌లు 73, గుండెలు 26, ఊపిరితిత్తులు 14 సేకరించి ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి అమర్చి నూతన జీవితాన్ని ప్రసాదించినట్లు వెల్లడించారు.


బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్...

బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసే ఆధునిక వైద్య పద్ధతి నేడు అందుబాటులోకి వచ్చిందని గుంటూరు వేదాంత హాస్పిటల్ అధినేత, కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ చింతా రామకృష్ణ తెలిపారు. గతంలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలంటే తప్పనిసరిగా బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వాలన్నారు. 'ఇమ్యూనో ఎషరప్షన్'(immuno adsor pation) అనే ఆధునిక వైద్య పద్ధతి ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన షేక్ మౌలాలీకి ఈ తరహా ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ విధానం ఇప్పటి వరకు ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్‌లలో 20 మందికి మాత్రమే కిడ్నీ ఆపరేషన్లు జరిగాయని, ఏపీలో ప్రథమమని తెలిపారు.

తొలి గుండె మార్పిడి చేసి చరిత్ర సృష్టించారు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో 2016 మే 20న డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో ఉప్పు ఏడుకొండలు అనే వ్యక్తికి తొలి గుండె మార్పిడి ఆపరేషన్ చేశారు. 2016 ఫిబ్రవరిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నారు. నెఫ్రాలజిస్టులు డాక్టర్ గొంది శివరామకృష్ణ, డాక్టర్ డేగ లవాణి, యూరాలజిస్ట్ డాక్టర్ బూసం ప్రకాశరావు ఇతర వైద్య బృందం 13 మందికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించారు.

వారు నా దేవుళ్లు..



మొట్టమొదటి గుండె మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి.

నేను కారు డ్రైవర్. గుండె మార్చాలని వైద్యులు చెప్పటంతో నా ఊపరిరి ఆగినంత పనయ్యింది. దీనికి సుమారు రూ. 50 లక్షల వరకు ఖర్చవుతుందని ప్రైవేటు వైద్యులు చెప్పారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం మాది. గుండె ఆపరేషన్ గురించి ఏమి చేయాలో తెలియక ప్రాణాలపై ఆశలు వదిలేసుకున్నాం. ఈ సమయంలో లారీ డ్రైవర్ ఏడుకొండలు గుండె దానం చేశారు. జీజీహెచ్‌లో డాక్టర్ గోఖలే ఉచితంగా ఆపరేషన్లు చేసి నాకు ప్రాణం పోశారు. అందుకే వీరిద్దరే నా దేవుళ్లు. నేను, నా కుటుంబం జీవితాంతం వీరికి రుణపడి ఉంటాం.

– ఉప్పు ఏడుకొండలు, గుంటూరు

స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం

- స్వదేశీ జాగరణ్ మంచ్ కో–ఆర్డినేటర్ శ్రీకృష్ణభగవాన్
- స్వదేశీ జాగరణ్ మంచ్ వెబ్‌సైట్ ప్రారంభం

విజయవాడ(గాంధీనగర్):

ప్రజల్లో స్వదేశీ అభిమానాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ కోట శ్రీకృష్ణభగవాన్ కోరారు. స్వదేశీ వస్తువుల వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించేందుకుగాను శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ పేరిట వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రభుత్వాల అలసత్వం కారణంగా భారతదేశంలో విదేశీ వస్తువుల వాడకం పెరిగిపోయిందన్నారు. చైనా ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌ను శాసిస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ 6న స్వదేశీ రన్, స్వదేశీ మేళా నిర్వహిస్తామన్నారు. జాగరణ్ మంచ్ కార్యక్రమాల వివరాలు తెలుసుకునేందుకు 9866691292 నంబరును సంప్రదించాలని కోరారు. సమావేశంలో సంస్థ కన్వీనర్ ఎం. నవీన్, ప్రచార ప్రముఖ్ ఉప్పలపాటి. వెంకటరామరాజు, నగర కన్వీనర్ కంతేటి. శ్రీహరి, వి. శ్రీనివాస్, చందు. సురేష్ తదితరులు పాల్గొన్నారు.


వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ సభ్యులు

దుర్గగుడిలో పవిత్రోత్సవాలు ప్రారంభం


యాగశాలలో గణపతి పూజ చేస్తున్న ఆలయ ఈవో సూర్యకుమారి

విజయవాడ(ఇంద్రకీలాద్రి): శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శనివారం నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకరణ, నిత్య పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతించారు. నటరాజ స్వామి ఆలయ సమీపంలోని యాగశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో సూర్యకుమారి విఘ్నేశ్వర పూజ చేశారు. పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపన, మండప దేవతాహవనం, కుష్మాండ హోమాలు నిర్వహించారు. అమ్మవారితోపాటు మల్లేశ్వరస్వామికి , ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల్లో దేవతామూర్తులకు, ఉత్సవమూర్తులకు పవిత్రధారణ చేశారు. పవిత్రోత్సవాల్లో దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యులు కె.సూర్యలత, సి.హెచ్. సాంబసుశీలదేవి, జి. పద్మశేఖర్‌రావు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల రద్దుకు ప్రభుత్వం కుట్ర

పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు విష్ణు

విజయవాడ(గాంధీనగర్): నిత్యావసర సరుకులన్నీ రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్. విష్ణు కోరారు. రేషన్ కార్డుల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పీవోడబ్ల్యూ, ఇఫ్టూ నగర శాఖల ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తోందన్నారు. బియ్యం రద్దు చేసి ఆ మేరకు నగదును కార్డుదారుని ఖాతాలో వేస్తామనడం వెనుక కార్డుల రద్దు కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. 19లక్షల కార్డుదారులు వివిధ కారణాలతో రేషన్ అందుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన కార్డుల్లో తప్పులు దొర్లాయని తెలిపారు. సర్వర్ పని చేయక కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఎల్‌వీ కుటుంబరావు మాట్లాడుతూ మూడుసార్లు సరుకులు తీసుకోకపోతే కార్డును బ్లాక్‌లిస్టులో పెడతామనడం సరికాదన్నారు. ధర్నాలో పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు కె.విజయ, కార్యదర్శి ప్రేమలత, ఇఫ్టూ నగర అధ్యక్షుడు పి. వెంకటేష్, బి. కోటేశ్వరరావు, జి. వంశీకిరణ్, కె. భాస్కరరావు, జె. లక్ష్మి, పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ స్టార్ శ్రీకాంత్‌కు కారు బహూకరణ


కారు తాళం చేతులను అందుకుంటున్న శ్రీకాంత్

గుంటూరు(నగరంపాలెం): ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రూ. 10 లక్షల విలువైన మహీంద్రా థార్ సీడా కారును బహుకరించారు. శనివారం గుంటూరులోని మహీంద్రా షోరూంలో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజరు ఎస్. కుమార్, టీడీపీ నాయకుడు రాయపాటి రంగబాబు చేతుల మీదుగా శ్రీకాంత్‌కు కారును అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మహీంద్రా కంపెనీ వారు తన పట్ల ఆదరణ చూపటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో షోరూం డీలర్ రాకేష్, రవి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్వర్



విజయవాడ(భవానీపురం): ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాధరపురానికి చెందిన షేక్ అన్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు ఇటీవల ఢిల్లీలో నియామక పత్రాన్ని అందచేసినట్లు అన్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే రాష్ట్రమంతా పర్యటించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఎంతకాలం సాగేనో 'కృష్ణా'

యూనివర్సిటీ క్యాపస్‌లో చదువు యువతకు ఓ కల. అందమైన పెద్ద పెద్ద భవనాలు.. పచ్చని చెట్లు.. హాస్టళ్లు, ఆధునిక లైబ్రరీలు, ఎటుచూసినా సకల సౌకర్యాల కేంద్రాలు.. అందుకే వర్సిటీ క్యాంపస్‌లో చదువుకు యువతలో అంత ఆసక్తి. అయితే కృష్ణా యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు బ్యాచ్‌ల వారీగా ఆ అనుభూతులను పొందకుండానే చదువును పూర్తిచేసేస్తున్నారు. వర్సిటీ భవనాల నిర్మాణం ఏళ్లుగా నత్తనడకన సాగుతుండటం విద్యార్థిలోకానికి శాపంగా పరిణమించింది. ఓ వైపు పాలకుల నిర్లక్ష్యం.. మరో వైపు వర్సిటీ పెద్దల ఉదాసీన వైఖరితో భవనాల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.




- కృష్ణా యూనివర్సిటీ భవనాల నిర్మాణం పూర్తయ్యేదెప్పటికో?
- రూ.72 కోట్ల అంచనాలతో పనులు
- 2014 అక్టోబరులోనే రూ.7.17 కోట్లు నిధులు విడుదల
- నిధులున్నా ముందుకు సాగని పనులు

మచిలీపట్నం : కృష్ణా యూనివర్సిటీ భవనాల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. రెండేళ్లుగా ఈ పనులు జరుగుతున్నా ఎప్పటికి వీటి నిర్మాణం పూర్తవుతుందో తెలియని స్థితి నెలకొంది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును పరిశీలిస్తే మరో ఏడాదికి కూడా ఈ భవనాల నిర్మాణం పూర్తయ్యే విధానం కనిపించడం లేదు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృష్ణా యూనివర్సిటీని మచిలీపట్నంలో ప్రారంభించారు. అప్పట్లో ఆంధ్రా జాతీయ కళాశాల ప్రాంగణంలో 20 గదులతో యూనివర్సిటీని ప్రారంభించి అనంతరం, పట్టణంలో మరో మూడు అద్దె భవనాల్లో యూనివర్సిటీని నడపసాగారు. 2014లోనే యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి నిధులు విడుదల అయ్యాయి. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో రూ.40 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అయినా పనుల్లో జాప్యం నెలకొనడం గమనార్హం. పనులను వేగవంతంగా చేయించాల్సిన యూనివర్సిటీ పాలకులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనించదగ్గ అంశం.

నిధులున్నా నీరసమే

బందరు మండలం రుద్రవరం పంచాయతీ పరిధిలో కోన రోడ్డు వెంబడి 102.19 ఎకరాలను 2010లో అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించింది. ఈ భూమిలో రూ.72 కోట్ల వ్యయంతో భవనాలు నిర్మించేందుకు అంచనాలు రూపొందించారు. భవనాల నిర్మాణ పనులను సీపీడబ్ల్యూడీకి అప్పగించారు. 2014 అక్టోబరు 10వ తేదీ సీపీడబ్ల్యూడీకి రూ.7.17 కోట్ల చెక్కును అప్పటి వర్సిటీ వీసీ వున్నం వెంకయ్య అప్పగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయిస్తామని యూనివర్సిటీ ప్రతినిధులు చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి సమయం ఇవ్వకపోవటంతో ఈ పనులను ప్రారంభించారు. అయితే ప్రస్తుతం యూనివర్సిటీ భవనాల నిర్మాణ పనులు నత్తకే నడకను నేర్పే స్థాయిలో జరగడం గమనించదగ్గ అంశం. జూలై 2017 నాటికి ఈ భవనాల నిర్మాణం పూర్తి చేసి అప్పగించాల్సిఉంది. గడువు ముగిసినా ఈ పనులు ఇప్పటికీ సగం కూడా పూర్తికాలేదు. ఈ పనులను విజయవాడకు చెందిన వృద్ధి కనస్ట్రక్షన్స్, తమిళనాడుకు చెందిన పీఅండ్‌సీ కంపెనీ చేస్తున్నాయి.

భవనాల నిర్మాణం నమూనా ఇలా



కృష్ణా యూనివర్సిటీ భవనాల నిర్మాణంలో భాగంగా అడ్మినిస్ట్రేటివ్ భవనాన్ని జీ+2 పద్ధతిలో నిర్మించాలని నిర్ణయించారు. మొదటి విడతగా జీ+1 భవనాన్ని 10448 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. అకడమిక్ భవనాన్ని జీ+2 పద్ధతిలో నిర్మించాల్సిఉండగా, మొదటి విడతగా జీ+1 భవనాన్ని 16082 చదరపు మీటర్లలో నిర్మిస్తున్నారు. బాయ్స్ హాస్టల్ జీ+1లో 10746, గర్ల్స్ హాస్టల్ జీ+1లో 10746 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించాల్సి ఉంది. మూడు నాలుగు నెలలుగా రెండు భవనాల పనులు ముందుకు సాగడం లేదు. ఇవి కాకుండా సెంట్రల్ లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, ఎగ్జామినేషన్ బ్లాక్, ఇంజనీరింగ్ సెక్షన్, ఆడిటోరియం, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, క్రికెట్ గ్రౌండ్, ఓపెన్ ఎయిర్ థియేటర్, స్విమ్మింగ్‌పూల్, టెన్నిస్, బీచ్ వాలీబాల్, వాలీబాల్, బేస్‌బాల్ కోర్టులు, హెల్త్‌సెంటర్, బ్యాంక్, పోస్టాఫీస్, వీసీ బంగ్లా, వీఐపీ గెస్ట్‌హౌస్, డైరెక్టర్ రెసిడెన్స్, ప్రొఫెసర్ల క్వార్టర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల క్వార్టర్లు, లెక్చరర్ క్వార్టర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్‌క్వార్టర్లు, క్లాస్–4 ఎంప్లాయీస్ క్వార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ యార్డ్‌లను ఇక్కడ నిర్మించేందుకు నమూనా రూపొందించారు. కృష్ణా యూనివర్సిటీ భవనాల నిర్మాణం కాన్పూర్ యూనివర్సిటీ తరహాలో జరుగుతుందని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. నిర్మాణం జరిగే సమయంలో నాణ్యత పరీక్షల కోసం సరైన పరిజ్ఞానం లేని సాంకేతిక నిపుణులను నియమించారనే విమర్శలు ఉన్నాయి. భవనాల నిర్మాణం సంగతి అలా ఉంచితే యూనివర్సిటీ ప్రాంగణంలో రోడ్లు, విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతులు ఎప్పటికి సమకూరుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

సీపీ గౌతమ్ సవాంగ్



విద్యార్థుల సందేహాలకు బదులిస్తున్న సీపీ గౌతమ్‌సవాంగ్

జూపూడి (ఇబ్రహీంపట్నం) : విద్యార్థులు కళాశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. పైచీ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జూపూడి నిమ్రా కళాశాలలో జరుగుతున్న ఫార్మోరియా సదస్సుకు రెండో రోజైన శనివారం సీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు అడిగిన సందేహాలకు చిరునవ్వుతో సమాధానం చెప్పారు. వివిధ కంపెనీల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఫార్మా రంగంలో సమస్యలు, అవకాశాలు అందిపుచ్చుకునే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో గ్రూప్ డిస్కషన్స్, మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. పైచీ సంస్థ ప్రతినిధులు భానుప్రసాద్, రమేష్, నరేన్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ : ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసు కమిషనర్ డి.గౌతం సవాంగ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రెండు నెలల నుంచి ఈ తరహా మోసాలు జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో తేలిందని పేర్కొన్నారు. క్రికెట్ ప్రిడిక్షన్, బెట్టింగ్ టిప్స్ బై ఈగల్ పేరుతో వాట్సప్ యాప్ ద్వారా మెసేజ్‌లు అంతర్రాష్ట్రాల నుంచి పంపిస్తున్నారని తెలిపారు. ఈ మెసేజ్‌ల ద్వారా అమయాకులకు ఆశలు కల్పించి డబ్బు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ముఠాల బారిన పడవద్దని సీపీ ప్రజలను కోరారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన

- ఓటమి భయంతోనే జగన్‌పై వ్యక్తిగత విమర్శలు
- వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : రాష్ట్రంలో నియంతృత్వ, అప్రజాస్వామిక పాలన సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నిక ధర్మానికి, అధర్మానికి, వంచనకు, విశ్వసనీయతకు మధ్య జరుగుతున్నాయన్నారు. మూడేళ్ల పాలనలో ఏం చేశారో ప్రజలకు చెప్పే సాహసం టీడీపీ మంత్రులు, నాయకులు చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పుకుని 2009 ఎన్నికల్లోకి వెళ్లారని గుర్తు చేశారు. టీడీపీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేస్తారేమోనన్న భయంతో కేబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మంత్రులను పిచ్చాసుపత్రికి పంపాలన్నారు. సమావేశంలో ప్రచార కమిటీ నగర అధ్యక్షుడు పోతిరెడ్డి సుబ్బారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

11 అడుగుల కొండచిలువ హల్‌చల్

కొట్టి చంపిన గ్రామస్తులు



పెనుగంచిప్రోలు (జగ్గయ్యపేట) : అనిగండ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో భారీ కొండ చిలువ కొద్దిసేపు హల్‌చల్ చేసింది. శనివారం కాలనీలోని పంట కాలువ తూములో చెత్త తొలగిస్తున్న సమయంలో కొండ చిలువను చూసి కార్మికులు పరుగులు తీశారు. తరువాత స్థానికులు కొందరు దానిని కర్రలతో కొట్టి చంపారు. సుమారు 11 అడుగులు ఉన్న కొండ చిలువ ఎప్పటి నుంచి అక్కడ ఉంటుందో అని స్థానికులు చర్చించుకున్నారు. భారీ కొండ చిలువను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు.

ఐసీడీఎస్ అధికారుల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

విజయవాడ : ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్, ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం శనివారం గాంధీనగర్ ఎన్‌జీవో హోంలో ఎన్నికైంది. జిల్లా అధ్యక్షురాలిగా సీహెచ్ సాయిగీత (కంకిపాడు), ఉపాధ్యక్షురాలిగా సీహెచ్ నాగపద్మావతి (గన్నవరం), కార్యదర్శిగా ఎన్.సునీతాదేవి (విజయవాడ), కోశాధికారిగా కె.నాగమణి (విస్సన్నపేట), సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కే తారాభి (చిలకల్లు), కార్యవర్గ సభ్యులుగా కె.లక్ష్మి, ఆర్.రాజేశ్వరి, కె.సుజాత, ఎ.జయంతి, ఎస్.రెహనా బేగం, పి.విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియను ఎన్‌జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.రమేష్ పర్యవేక్షించారు. నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అభినందించారు.

నంద్యాలలో అభివృద్ధి పేరుతో గారడీ

ఎమ్మెల్యే రక్షణనిధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట : ఉపఎన్నిక కావడంతో నంద్యాల ప్రజలను మళ్లీ మోసం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పేరుతో గారడీ చేస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం, బూత్ కమిటీ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో వాగ్దానాలు చేశారని, వాటిలో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. మూడేళ్లుగా నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి ముఖ్యమంత్రికి గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ ఒక్క నియోజకవర్గానికే రూ.1400 కోట్లు కేటాయిస్తున్నట్లు చెబుతున్నారని, అయితే మిగతా నియోజకవర్గాల అభివృద్ధిమాటేమిటన్నారు. ఈ మూడేళ్లలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధులు ఒక్క రూపాయి కేటాయించకపోవటం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. ఇటీవల మృతి చెందిన పార్టీ నాయకులు జాలిపర్తి గోపాలరావు, దమ్మలపాటి చెన్నారావుకు పార్టీ తరపున నివాళులర్పించారు. ఎంపీపీ భూక్యా రాణి, పార్టీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సిరసాని ప్రకాష్, కోటా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, మండల ప్రధాన కార్యదర్శి అనుమోలు శివబాజీ, కార్యదర్శులు మేకల రవి, అబ్బినేని శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు హరి, కోపూరి తిరుపతిరావు, దారావతు శ్రీను, ఎస్‌కే జాఫర్ బాబా, సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్కడు



గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్న విశ్వేశ్వరయ్య ప్రసాద్

కనకదుర్గమ్మ వారధి.. వస్తుంటాం.. వెళ్తుంటాం. చుట్టూ ఇసుక, మధ్యలో అక్కడక్కడ జలపాతాలు.. ఆ పక్కనే పచ్చటి పచ్చిక. చూస్తాం.. కంటితోనే ఆస్వాదిస్తాం. ఇన్‌కం టాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మాత్రం ఆ ప్రకృతిలో ఓ ప్రత్యేకతను గమనించారు. దానిని తన అభిరుచికి అనుగుణంగా మలచుకున్నారు. పచ్చికను మచ్చిక చేసుకుని గోల్ఫ్ కోర్సుగా వాడుకుంటున్నారు. ఒకే ఒక్కడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

విజయవాడ స్పోర్ట్స్ : నగరానికి చెందిన ఇన్‌కంటాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మూడేళ్లుగా కృష్ణానది కనకదుర్గమ్మ వారధి, విజయవాడ క్లబ్ కింది భాగంలో తూర్పువైపున గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. రోజూ ఒక సహాయకుడితో వారధికి కింద నదిలో పచ్చిక ఉన్న ప్రాంతంలో ప్రాక్టీస్ చేస్తారు. పాశ్చాత్య దేశాలతో పాటు బ్యాంకాక్, సింగపూర్, దుబాయి వంటి దేశాల్లో ఎక్కువగా రాయల్ ఫ్యామిలీస్, కార్పొరేట్ వ్యాపారవేత్తలు గోల్ఫ్ ఆడుతుంటారు. అందుకే ఈ ఆటను రిలాక్స్‌డ్ గేమ్ అంటారు. గోల్ఫ్ కోర్సు ఏర్పాటు కోట్లాది రూపాయల ఖర్చుతో కూడుకున్నది. మనరాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నంలో మాత్రమే గోల్ఫ్ కోర్సులున్నాయి. విశాఖపట్నం గోల్ఫ్ కోర్సు బ్రిటీష్ కాలం నాటిది. నూతన రాజధాని అమరావతిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నా ఇప్పటివరకు ఆ వైపు ప్రయత్నాలు దాదాపు లేవనే చెప్పాలి.

మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నా..

“నేను మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నాను. చిన్నతనంలో సెయింట్ జేవియర్స్ కళాశాలలో చదవాలనుకుని కోల్‌కతా వెళ్లినప్పుడు అక్కడ మాకు తెలిసిన అంకుల్ ఒకరు గోల్ఫ్ ఆడుతుంటే చూసి మక్కువ పెంచుకున్నాను. అప్పుడప్పుడు విశాఖపట్నం, హైదరాబాద్, రాజమండ్రిలో ఉండే గోల్ఫ్ కోర్సులకు వెళ్తుంటాను. అమరావతిలో కూడా ఉంటే బాగుంటుంది. కానీ, స్థలం కావాలి. ఆడేవాళ్లు కూడా ఇక్కడ తక్కువ. చాలా రిలాక్స్ గేమ్ ఇది. ప్రకృతిని ఆశ్వాదించేవారు గోల్ఫ్ కోర్సులకు వెళ్లేందుకు ఇష్టపడతారు. వారధి కింద కొంత ఆ వాతావరణం, మంచిగాలి వీస్తుండడంతో రోజూ రెండు మూడు గంటలు ప్రాక్టీస్ చేస్తుంటాను. వెలగపూడిలో అభివృద్ధి చేయాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రస్తుతానికి ఇక్కడ అభివృద్ధి చేస్తే అనేక మంది వ్యాపారవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతర ఉన్నతాధికారులు, రాజధానికి వచ్చే విదేశీయులు వచ్చే అవకాశం ఉంటుంది. నదిలో నిత్యం ప్రాక్టీస్ చేసుకునేందుకు అవకాశం లేదు. కానీ, సంవత్సరంలో 8 నుంచి 9 నెలల పాటు ప్రాక్టీస్ చేసుకోవచ్చు. వరదలొస్తే మాత్రం కోర్సు మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలి.”

అమరావతిలో ఎప్పుడు?



గోల్ఫ్ ప్రాక్టీస్ చేయడానికి కనీసం 20 ఎకరాల స్థలం కావాలి. 18 హోల్స్ (రంధ్రాలు), 9 హోల్స్ కోర్సులు ఉంటాయి. ప్రకృతిని ఆశ్వాదించేవాళ్లు ఈ ఆటను ఇష్టపడతారు. పచ్చటి మైదానం, పెద్ద చెట్లు, చిన్న పొదలు, ఇసుక తిన్నెలు, నీటి కుంటలు, చెరువులు, దారులు ఇలా ఆహ్లాదకర వాతావరణం గోల్ఫ్ కోర్సులో భాగం. 10 రకాల పుట్టర్‌లు (బ్యాట్‌లు) ఉంటాయి. బాల్‌ను 72 సార్లు (హిట్టింగ్) కొట్టేందుకు అవకాశం ఇస్తారు. ఆయా ప్రాంతాల్లో 18 హోల్స్ ఉంటాయి. మధ్యలో పెద్దచెట్లు, పొదలు, ఇసుక తిన్నెలు, నీటి చెరువులు, దారులు ఉంటాయి. ఎవరు తక్కువ సార్లు బాల్‌ను ఆయా ప్రాంతాల్లో ఉన్న హోల్స్‌కు పంపుతారో వారినే విజేతలుగా ప్రకటిస్తారు. రాజధాని ఫ్లేవర్ కనిపించేందుకు వెలగపూడిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటుచేయాలనుకున్నా ఇప్పట్లో నెరవేరు పరిస్థితి లేదు. వీరపనేనిగూడెం వద్ద గోల్ఫ్ కోర్సు పెట్టాలనే ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు. గుంటూరు, కృష్ణాజిల్లాల్లో గోల్ఫ్ కోర్సులు లేవు.



కుడి

నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యా

చేతిగీతను బట్టే మనిషి తలరాత మారుతుందంటా
చేతిరాతతో భవితను బంగారుమయంగా మార్చుకు
కుడి చేతివాటం ఉంటుంది. అందుకు విరుద్ధంగా వీ
ప్రశంసలు పొందుతున్నారు. ఇంకొందరు ఏకంగా
నేడు (ఆదివారం) ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే సంద

– మొగల్రాజపురం (విజయవా





ముత్యాల్లాంటి అక్షరాలు

ఎడమ చేత్తో రాస్తూ జాతీయస్థాయి రాత పరీక్షల్లోనూ
పురస్కారాలు అందుకుంటున్నారు వీరు. ఈడుపుగల్లులోని
పాఠశాలలో ఎం.శ్రీజ (8వ తరగతి, పెనమలూరు), బి.తరు
తరగతి, గొడవర్రు) విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరిదీ ఎడమ
సాధారణంగా కుడిచేత్తో రాసినంత వేగంగా ఎడమ చేత్తో రా
కుంటాం. అది అవాస్తవం అంటున్నారు శ్రీజ, తరుణి. చదు
అన్నింటా రాణిస్తూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరుస్తున్నారు. గత
మహారాష్ట్రలోని పూణెలో నిర్వహించిన జాతీయస్థాయి హ్యా
(రాత పరీక్ష) పోటీల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందు
అందరి మెప్పు పొందారు. ఎంతో సునాయసంగా మేము రా
పరీక్షలు సైతం రాసేస్తాం.. అంటున్నారు వారిద్దరూ..

నా

ఎడమ చేత్తో రాయడం వల్ల నేను ఏ రోజూ ఇబ్బం
పాఠశాలలో పనిచేస్తున్న ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.
రయ్యాను. ప్రస్తుతం గ్రామంలో వ్యవసాయం చూసుకుం
కుంటూనే ఈడుపుగల్లు నలందలో సైన్స్, సోషల్ బోధిస్తు
నాయకత్వ లక్షణాలు, అందరిలోనూ ప్రత్యేకం అనే భావ
రాన్ని అందుకున్నాను. నా బలం నా చెయ్యే.' అన్నారు.



'సౌర'భం

కూసింత కళాపోషణ ఉండేలా కానీ, సాధ్యం కానిదేదీ ఉండదని నిరూపించాడు ఈ రైతు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా సరిగ్గా లేక, పొలం ఎండిపోతున్న తరుణంలో.. పెదపులిపాకకు చెందిన ఓ రైతు సోలార్ పలకలను ఇలా పొలంలో ఏర్పాటుచేసి ఆకట్టుకున్నాడు.

ఫొటో : విజయకృష్ణ, విజయవాడ



సోయగం

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నగరంలో చిన్నికృష్ణుల విగ్రహాలు అందంగా ముస్తాబయ్యాయి. ప్రధాన రహదారుల కూడళ్లలో రాజస్థాన్ నుంచి వచ్చిన పనివారు ఈ విగ్రహాలు తయారుచేస్తున్నారు. గొల్లపూడిలో శ్రీకృష్ణుడి విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న మహిళ.

ఫొటో : కందుల చక్రపాణి, విజయవాడ

ఎడమైతే..



...హ్యాండర్స్ డే

...రు. కానీ, వీరు మాత్రం తమ
...ంటున్నారు. సాధారణంగా ఎవరికైనా
...రు ఎడమ చేత్తో రాస్తూ అందరి
... చిత్రాలు గీస్తూ ఆకట్టుకుంటున్నారు.
...ర్వంగా వారి గురించి క్లుప్తంగా..

...డ తూర్పు) /కంకిపాడు (పెనమలూరు)



...ం.తరుణి


...ప్రతిభా
...కలందా
...ణి (పదో
... చేతివాటం.
...యలేరను
...వు, క్రీడలు..
... ఏడాది
...డ్ రైటింగ్
...కుని
...ాయగలం.

మనసు ప్రశాంతంగా ఉంటుంది

నా చిన్నప్పటి నుంచే లెఫ్ట్‌హ్యాండ్‌తో రాయడం అలవాటు. డ్రాయింగ్ కూడా అలాగే వేస్తాను. కుడిచేయి కంటే ఎడమ చేత్తోనే బొమ్మలు బాగా వస్తాయి. ఎడమ చేత్తో రాయడం, బొమ్మలు వేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. పాజిటివ్ థింకింగ్ అలవాటైంది.

– ఆరేపల్లి అప్పారావు, రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్





సులభంగా రాస్తాను..

చిన్నతనం నుంచి లెఫ్ట్‌హ్యాండ్‌తోనే అన్ని పనులు చేస్తున్నా. 16 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో ఉన్నాను. అప్పటి నుంచి బోర్డుపై రాయడం, పుస్తకంలో బొమ్మలను బోర్డుపై గీయడంతో పాటు ల్యాబ్‌లో అన్ని పనులు లెఫ్ట్ హ్యాండ్‌తోనే చేస్తున్నాను. కుడి చేత్తో ఏ పనీ చేయలేను.

– తుర్లపాటి నాగ వెంకట శివసూర్య సత్యదేవ్, కెమిస్ట్రీ అధ్యాపకుడు

...బలం నా చెయ్యే..

...ది పడలేదు అంటున్నారు ఉపాధ్యాయుడు చెరుకూరి శ్యాంసోదరబాబు. ఓ ప్రైవేట్
...'మా స్వగ్రామం నాగాయలంక. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటై
...టున్నాను. చిన్నతనం నుంచి నాకు ఎడమ చేతివాటం. ప్రస్తుతం వ్యవసాయం చేసు
...న్నాను. ఎడమ చేత్తో రాయడం వల్ల ఆలోచనలు కూడా వినూత్నంగా ఉంటాయని,
...నతో ఉంటాను. రెండేళ్లలో రాష్ట్రస్థాయిలో రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా

– శ్యాంసోదరబాబు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత



కళల కాణాచి తెనాలి నుంచి జాతీయ రంగస్థలంపైకి దూసుకెళ్లిన నర్తకి చల్లా వేదవల్లి.. ప్రస్తుతం కువైట్‌లో మన కూచిపూడి మువ్వల సవ్వడి చేస్తున్నారు. చిన్నతనం నుంచీ ప్రాణంగా సాధనచేసి, తనకు కీర్తిప్రతిష్టలు తీసుకెచ్చిన నాట్యాన్ని కొనసాగిస్తూనే నృత్యగురువుగా మారారు. ఎడారి దేశంలో భారతీయ బిడ్డలకు 'కూచిపూడి'లో శిక్షణ ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే నృత్యోత్సవాలకు శిష్యులతో సహా వచ్చి ప్రదర్శనలిస్తున్నారు.

వేదవల్లి.. నృత్య సౌరభాలు వేదజల్లి

- ప్రవాస భారతీయులకు కూచిపూడి నృత్య శిక్షణ
- ఎనలేని కీర్తిని ఆర్జించిన తెనాలి నర్తకి
- నేడు తెనాలిలో సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కారం



తెనాలి : చిన్నతనంలో సోదరుడి ప్రోత్సాహంతో వేదవల్లి కాళ్లకు గజ్జె కట్టారు. తొలుత చదలవాడ నారాయణరావు శిక్షణ తర్వాత 1986 నుంచి నాట్యాచార్య, దేవపారిజాతం అవార్డు గ్రహీత ఎండీ గిరి దగ్గర శిక్షణ తీసుకున్నారు. కళనే ప్రియంగా పదనర్తనాన్నే శ్వాసగా మలచుకుని కూచిపూడి నృత్యాన్ని వంట పట్టించుకున్నారు.దేశంలోని ప్రతిష్టాత్మక వేదికలపై ఎన్నో ప్రదర్శనలిచ్చారు. 1996లో ముంబయిలో హేమమాలిని, శోభానాయుడు, రాధా రాజారెడ్డి, వెంపటి రవిశంకర్ వంటి నాట్యదిగ్గజాలు నర్తించిన వేదికపై గజ్జె కట్టారు. అనేక సత్కారాలు, బిరుదులు అందుకున్నారు. అకాడమీ ఆఫ్ ఇండియన్ డ్యాన్సెస్ 1993లో తిరుపతిలో జరిపిన అఖిల భారత నృత్యపోటీల్లో కూచిపూడి, భరతనాట్యం రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతిని, మూడేళ్లకోసారి ఇచ్చే 'సూపర్ డ్యాన్స్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. నృత్య సామ్రాజ్ఞి, నాట్యమయూరి, ముంబయిలో సింగారమణి.. వంటి అవార్డులెన్నో వరించాయి.

కువైట్‌లో నృత్య పాఠశాల

భర్త ఉద్యోగరీత్యా కొంతకాలం హైదరాబాద్‌లో, తొమ్మిదేళ్ల క్రితం కువైట్ వెళ్లారు. భర్త ఉద్యోగానికీ, కొడుకు స్కూల్‌కు వెళ్లాక ఏమీ తోచని స్థితి తనను వేధించింది. రోజులు నిస్సారంగా గడిచిపోతున్న కాలంలో అనుకోకుండా వెళ్లిన ఒక వేడుక తన జీవితాన్ని నాట్యంకేసి మలుపు తిప్పిందని ఆమె చెప్పారు. ఎంప్లాయీస్ గెట్ టు గెదర్‌లో కలిసిన గృహిణులతో మాటామంతీ ఇందుకు కారణం. తెలుగువాళ్లు కాకున్నా, ఇతర రాష్ట్రాల్లోని గృహిణులు కొందరు పరిచయమయ్యారు. వారి పిల్లలకు నాట్యం నేర్పిస్తే బాగుంటుందనే ఆలోచనతో సంప్రదిస్తే, సానుకూల స్పందన వచ్చింది. ఇంటికి దగ్గర్లోనే నృత్య పాఠశాల ఏర్పాటైంది. రోజూ సాయంత్రం శిక్షణ సాగింది. ఏడాది గడిచేసరికి 20 మంది శిష్యులు తయారయ్యారు. 2013, 2015 జనవరిలో హైదరాబాద్‌లో కూచిపూడి నృత్యోత్సవాల్లో శిష్యులతో సహా పాల్గొన్నారు. మళ్లీ కృష్ణా పుష్కరాల్లో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేదవల్లి బృందం నృత్యప్రదర్శన ఇచ్చింది. నాట్యంతో ఎంతో అలౌకికమైన శారీరక, మానసిక ఆనందం కలుగుతుందని, అందుకే నాట్యం తన ప్రాణం అంటారు వేదవల్లి.



Automobiles

■స్పీడ్ గవర్నర్ లారీలకు, స్కూల్ బస్సులకు, కార్లకు స్పీడ్ గవర్నర్లు బిగించబడును. ప్లాజ్మా టెక్నాలజీ 40-50% మైలేజ్ పెంచబడును. పవర్ స్టీరింగ్ బిగించబడును. ✆ 98855 11128 [B-521]

VEHICLE FOR SALE

■**IndusInd Bank Ltd., Commercial** Vehicles for Sale - Ashok Leyland 4923 BS III - 2016 - AP16 TH 3566 Cont : IndusInd Bank Ltd., 57-15-8/1 Road No.1, 1st Floor, New Postal Colony, Patamata, Vijayawada-520010, Cell : ✆ 70938 75456 [B-123]

■**TATA టిప్పర్ 6 వీల్స్ Model** 2010-5నెల అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 98668 82470 [B-512]

DRIVING SCHOOL

■మీ సొంత కారు మీద మీ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. పండిట్ R.R. డ్రైవింగ్ స్కూల్, సంప్ర. ✆ 94412 46637 [B-443]

■న్యూవేవ్ డ్రైవింగ్ స్కూల్‌లో అందరికీ అందుబాటు ఫీజులో లేడీస్‌కి 2&4 వీలర్ డ్రైవింగ్ లేడీస్‌తో నేర్పబడును. PWDగ్రౌండ్ & జింఖానా గ్రౌండ్స్ ✆ 96760 12204, 88854 35666 [B-1687]

Education

■**Learn to perform: Spoken English** Classes by Professors. Music (Key board, Guitar, Pads) Classes by Muscians. Sitaram Puram, VJA. ✆ 9985200048. [B-599060]

■6 నెలల్లోనే B.Tech, డిప్లమో, B.A, B.Com, B.Sc., B.B.M.,M.A.,M.Com., M.Sc., M.B.A., M.C.A., Ph.D. M.Phil.,D/B. Pharmacy, L.L.B., L.L.M., 10th, Inter పూర్తి చేయండి. గురుశిక్షా కాలేజ్, VJA. ✆ 90141 22266 [B-581140]

■**అతి తక్కువ ఫీజులతో** APOS & NIOS ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్, డిగ్రీ, శ్రీ కృష్ణ దేవరాయ, రాయలసీమ, గీతమ్, ఆలీఘర్, ముస్లీం యూనివర్శిటీల ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, B.Li.Sc, M.Li.Sc., ఆథరైజ్డ్ స్టడీ & ఎగ్జామినేషన్ సెంటర్, VJR డిగ్రీ కాలేజ్, NTR సర్కిల్, విజయవాడ. 92480 10203, 98498 48988 [G-597369]

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-73]

■**Medical Registration MBBS,** BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

HOME TUTIONS

■**ప్రత్యూష హోమ్ ట్యూషన్స్:** LKG to PG B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE E&H కంప్యూటర్స్ ఆల్ హోమ్ ట్యూటర్స్‌కు ✆ 0866-6535749, 92900 05677 [B-599154]

TRAINING

■ప్రభాస్ కాలేజ్ **VJA : Distanceలో** BA, B.Com., B.Sc., BBA, BHM, MA, M.Com. M.Sc., MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-17, ✆ 2532525, 94418 02525, [B-446]

SPOT ADMINISSION 2017

■**SPOT ADMINISSION 2017** B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

Real Estate

■రాజధాని విజయవాడ, న్యూ **R.R.** పేట ఉడా అప్రూవ్డ్ 216 చ॥గ॥ స్థలం W/F క్లియర్ టైటిల్‌తో అమ్మకం. శని, ఆది వారాలలో సంప్ర॥ ✆ 9347082151, 88011 69493. [B-601290]

■చెన్నూరి కన్సల్టెంట్స్ గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, లాం, రాజధానిలో ప్లాట్లు, పొలం అ॥కొ॥ సం॥ 98850 68298, 99630 15243 [G-609546]

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్&జనచైతన్యప్లాట్లుఅ/కొసంప్ర॥ 9492770739 [G-618133]

FLAT FOR SALE

■శ్రీనివాసానగర్ బ్యాంక్ కాలనీ, వీరకాకాని వీధి, లో 2 B/R తూర్పు ఫేసింగ్, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. సంప్ర: ✆ 8008800899, 7032725262. [B-884466]

■**2 BHK ఫ్లాట్, మెట్రో ప్రక్కన అపార్ట్‌మెంట్** నందు తూర్పు ఫేసింగ్, 4వ ఫ్లోర్, 66 చ॥గ॥లు అమ్మకమునకు కలదు. ✆ 89777 05353, 98854 09926 [B-439]

■కేవలం 25 లక్షలకే నున్నలో నూజివీడు హైవేకి ఆనుకొని CRDA అప్రూవ్డ్ 2 BHK Flat కప్‌బోర్డ్స్ POP సీలింగ్‌తో బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 92923 01631, 83095 81361 [B-1121]

■కానూరు, నారాయణ స్కూల్ (కెనడి) దగ్గర 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కబోర్డ్స్, కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 9440935309. [B-609414]

■బందర్‌రోడ్డు పాత చెక్ పోస్ట్ సెంటర్ దగ్గర అయ్యప్పనగర్‌లో శివాజీ రోడ్డు శ్రీ రామ లింగేశ్వర అపార్ట్‌మెంట్‌లో 3 B/R 1650 చ॥అ॥ ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 94411 94526. [B-844332]

■**K.T. రోడ్, చనుమోలు వెంకటరావు** ఫ్లై ఓవర్ డౌన్ (సర్వీస్ రోడ్ U Turn) శివదుర్గా ఎన్‌క్లేవ్ నందు 2 B/R, 3 B/R ఫ్లాట్స్ అమ్మకం. ✆ 93953 01959 [B-339]

■**మైలవరం చలువాది మల్లిఖార్జునరావు** కళ్యాణ మండపం ప్రక్కన (నూజివీడు రోడ్‌లో) GRL వెం చర్స్ నందు మరియు SVS కాలనీలో SVS రెసిడెన్సీలో 2B/R Flats అమ్మకం. ✆ 93953 01959 [B-340]

■35 లక్షలకే 2B/R ఫ్లాట్, సింగ్‌నగర్, తోటవారి వీధిలో సూర్యపావని ఎన్‌క్లేవ్ నందు 1190 Sft కప్‌బోర్డ్స్, విట్రిఫైడ్ టైల్స్, కారు పార్కింగ్, Pop సీలింగ్‌తో గృహప్రవే॥ కలవు. ✆ 98482 63430. [B-599055]

■**MACHILIPATNAM 2 BHK, 3 BHK** Ready to Move in Flats at Affordable Prices Near Koneru Centre, Kojjilipet. ✆ 95534 75716. [B-609385]

■3 లక్షల డౌన్‌పేమెంట్‌తో **2 BHK** ఫ్లాట్స్ సులభ వాయిదాలలో అద్దె మొత్తంతో EMIచెల్లిస్తూ సొంత ఇంటి కల నెరవేర్చుకోండి. ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో 90% బ్యాంక్ లోన్. ✆ 70361 47999, 7660977999. [B-884163]

■బందరు రోడ్డు, అశోక్‌నగర్, టైమ్ హాస్పిటల్ ఎదురు యార్లగడ్డ అప్పారావు వీధిలో 2 BHK ఫ్లాట్స్ లిఫ్ట్, కారుపార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ ✆ 81214 07585. [B-884164]

■ **R.R. పేట & గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్ &** సోనోవిజన్ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 & 3 B/R ఫ్లాట్స్ జనరేటర్, లిఫ్ట్, కార్ పార్కింగ్ తో అమ్మకం. ✆ 9182324844, 9553243777. [B-609294]

■**Penamaluru - CRDA approved** ready to occupy 1266 Sft. E/F 2 BHK Flat at Srihari Gardens @ Rs. 2,700/- Sft. Cont: ✆ 70329 00579 [B-995]

■**AP నూతన రాజధాని అమరావతిని** ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

■గుంటూరు-విజయవాడ హైవేలో కాజ దగ్గర పృథ్వీ డెవలపర్స్‌వారి అమృత టవర్స్ నందు సెమి /ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ కొన్ని స్పెషల్ ఆఫర్ రేట్‌తో అమ్మకమునకు కలవు. ✆9959243663 [G-309]

■**తాడి గడప:** STBL గేటెడ్ కమ్యూనిటిలో గ్రూప్ హౌస్ నందు 2BHK& 3BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 9849377033 [C-617215]

■**Prasadampadu 2BHK Deluxe** Flats at Ballemvari Veedhi and 3BHK Deluxe Flats N Pent House at SER Centre Ready for Occupation. Contact : 8121195005, 9848051466 [HA-23]

■ **2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు, 1050 sft,** 2వ అంతస్తు, E/F,గమనిక: టూ వీలర్ పార్కింగ్, లిఫ్ట్ లేదు. ఆది రాజు వారి వీధి, దుర్గాపురం, విజయవాడ. కొనుగోలుదారులు మాత్రమే సంప్ర:8099922127/9951964599 [HA-18505]

■**3BHK for R45L-Negotiable** Madhu Gardens Bus Stop Rt-5, Mogalrajpuram- 9700244600 [HA-2631]

■**Gannavaram, Vijayawada, Sai Constru**ctions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

HOUSE FOR SALE

■గన్నవరం **Govt. Hospital** ఎదురుగా ఉన్న అన్నం వారి బొమ్మరిల్లు W/F G+3 Building అమ్మకమునకు కలదు. Contact ✆ 99857 92369 నో బ్రోకర్స్ [B-884413]

■విజయవాడ, పాత రాజరాజేశ్వరిపేట, మెయిన్ రోడ్డులో తూర్పు ఫేసింగ్ 224 చ॥గ॥లలో ఇల్లు అమ్మబడును. సంప్ర॥ ✆ 9291516411. [B-609297]

■కానూరు మహదేవపురం కాలనీ దగ్గర్లో 140 Sq Yds W/F స్థలంలో న్యూ జి+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ ✆ 9491001333. [B-609429]

■విజయవాడ, పాయకాపురం, సుందరయ్యనగర్‌లో 10 అడుగుల రోడ్డు, దక్షిణం ఫేస్, ప్లానింగ్‌తో 72 గజాలలో ఉన్న 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకం. 28 లక్షలు (స్పాట్ క్యాష్) ✆ 9154976487. [B-599204]

■కంకిపాడు బస్టాండ్‌కి 2 కి.మీ. దూరంలో గొడవర్రు గ్రామంలో గేటెడ్ కమ్యూనిటీలో 115గ॥, 135గ॥ W/F, 120 గ॥ E/F, 2 BED ఇండివిడ్యువల్ ఇళ్ళు అమ్మకం. సంప్ర॥ ✆ 9246478125. [B-884458]

■యనమలకుదురు, డొంకరోడ్డులో 140 చ.గ. లలో తూర్పు ఫేసింగ్‌తో, గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్స్ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమ్మకం. సంప్ర: ✆ 97016 96418, 8074843326. [B-601296]

■గుణదల **ESI** హాస్పిటల్ వెనుక, అహ్మద్ గ్యాస్ కంపెనీ రోడ్‌లో 149 చ॥గ॥ Duplex House అమ్మకమునకు కలదు. నార్త్‌ఫేస్, 1.5 (నెగోషబుల్) నో బ్రోకర్స్. ✆ 99486 20502, 70931 66525 [B-1202]

■35 లక్షలకే బందరు రోడ్డుకు 1/2 కి.మీ. పరిధిలో ఈడుపుగల్లు దగ్గర వణుకూరులో ఆంజనేయస్వామి గుడి దగ్గర 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 79939 72093 [B-1744]

■సింగ్‌నగర్‌లో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 99591 29777 [B-511]

BUILDING FOR SALE

■మచిలీపట్నం పరాసుపేట సెంటర్ దగ్గరలో తూర్పుఫేస్, 100% వాస్తు కలిగిన న్యూ ఇండిపెండెంట్ డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 85228 05540, 96763 33003 [B-581142]

■కానూరు గాంధీరోడ్డు సెంటర్ 96 చ॥గ॥ బిల్డింగ్ అమ్మకానికి గలదు.సంప్రదించండి: 9966868265 [C-617221]

LAND FOR SALE

■నూజివీడు బస్టాండ్‌కు 4 కి.మీ. దూరంలోని రామన్నగూడెం గ్రామంలో పాలకేంద్రం వెనుక మెయిన్‌రోడ్ నుంచి 2వబిట్ 3 యకరములు అమ్మకమునకు కలదు. ✆ 99893 17369 [B-564296]

■కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

PLOT FOR SALE

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■విజయవాడ, పూర్ణానందంపేట, బాప్టిస్ట్ పాలెం, కత్తి రామయ్య వీధిలో 44 గజాల స్థలం అమ్మకమునకు కలదు. (రీజనబుల్ రేటు) ✆ 98495 78475, 7075832376. [B-599063]

■గొల్లపూడి, 183 చ॥గ॥ 20 లక్షలు, 190 చ॥గ॥ 28 లక్షలు, 209 చ॥గ॥ 31 లక్షలు, 200 చ॥గ॥ 45 లక్షలు. సంప్ర: ✆ 8367001111. [B-599208]

■రిజిస్ట్రేషన్ ఫ్రీ, తక్కువ దరలకే ప్లాట్లు 48 నెలల్లో డబుల్ ఎగ్రిమెంట్. 30గ్రా॥ బంగారు గాజులు ఫ్రీ. ప్లాటు కొనినా, కొనిపించినా (1) విజయవాడకు 7 కి.మీ. (2) అమరావతికి 5కి.మీ. గృహనిర్మాణానికి అనువైన ప్లాట్లు ✆ 99499 60866 [B-524]

■సత్యనారాయణపురం ఆచార్యవీధి నందు 148 చ॥గ॥ (23x58) కొలతలు గల E/F గల స్థలము అమ్మకము. ✆ 94401 57379, 98496 73951 [B-441]

■నందిగామ, రైతుపేట, సాయినగర్‌లో ఇళ్ళకు మధ్యన N/F కార్నర్‌గా గల 5 సెంట్లు (240 చ॥గ॥లు) స్థలము అమ్మకం, సెంటు 4 లక్షల 50 వేలు ✆ 96762 20009 [B-1750]

■గన్నవరం నుండి ఉంగుటూరు మెయిన్‌రోడ్ (60Ft) ఆనుకొని 500 చ॥ నుండి 1000 చ॥గ॥ ప్లాట్లు మరియు అమరావతిలో CRDA ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యంతో. ✆ 99081 66858 [B-1225]

■నమ్మలేని నిజం. రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధానికి దగ్గరలో తక్కువ ధరకు ప్లాట్స్ చ॥గ॥ 3999/- లకే CRDA ప్లాట్లు 50% బ్యాంక్ లోన్*నాన్ లేఅ వుట్ ప్లాట్స్ 4,3.5,3,2.5లక్షలకే.✆ 9533131178 [B-502]

■హనుమాన్‌జంక్షన్, విజయవాడ రోడ్డులో 60, 100 చ॥గ॥ల స్థలము అమ్మబడును. సెల్ ✆ 74166 61444 [B-876687]

■జి. కొండూరు (మం), చెవుటూరు గ్రామంలో ప్లాటు చ॥గ॥ రూ. 4000/- & గడ్డమనుగు గ్రామములో ప్లాటు చ॥గ॥ రూ. 3000/- ✆ 90320 83694, 82477 37277 [B-611139]

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 92464 60822 [B-379]

■శ్రావణమాసం ఆఫర్! 10 గ్రా॥ గోల్డ్ + రిజి. ఫ్రీ. బందరు రోడ్డు, పామర్రుకు దగ్గర ఉరుటూరులో ఇళ్ళకు దగ్గర ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్ & మంటాడ రోడ్డు ఫేస్‌లో CRDA ప్లాట్స్. ✆ 88018 03689. [B-599158]

■సూర్యతేజ రియల్ ఎస్టేట్స్, విజయవాడ పరిసర ప్రాంతాలలో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, పొలములు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన, అమ్మదలచిన సంప్ర॥ P.Suureddy. ✆ 97033 26239. [B-599052]

■కేవలం 1,00,000/-కే ప్లాట్ స్వంతం చేసుకోండి మిగిలినది సులభ వాయిదాలలో నెలకు 6,000/-లు (24 నెలలు) మైలవరం (చంద్రాల) నూజివీడు చ॥గ॥ 2,999/- ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. ✆ 99898 66935 [B-437]

■APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

■Vijayawada ఆటో నగర్ 6 వ రోడ్డు లో 500 చ॥గ॥ స్థలం అమ్మకానికి గలదు. సంప్ర:86862051 07, 9705826586 [C-617217]

■ **రూ॥ 6,500లకే గజం ఉడా LP ప్లాట్లు** శ్రీ వైష్ణవీ అవెన్యూ ఉప్పలూరు వద్ద IT పార్క్‌కు 3 km 194/188 గజాలు E/F. cell : 70132 25642 [V- 3859]

■ విజయవాడ దేవినగర్ **DRWA No-24,** 84 Sqyds N/S Road, అన్నిడెవలప్‌మెంట్స్ తో PLOT అమ్మకమునకు కలదు సంప్ర: 9493244931 [H-595592]

FOR LEASE

■గొర్రెల పెంపకం కొరకు **50** ఎకరముల ఎర్ర నేల బోర్లు వసతితో 10 సం॥ల లీజుకు కావలెను. ✆ 95055 05505, 99631 11119 [B-884118]

LEASE / RENT

■**Govt.Aprvd గోదాములు అద్దెకు కలవు.** విజయవాడ to హైద్రాబాద్ మెయిన్‌రోడ్, జగ్గయ్యపేటలో (విజయవాడకు 70 కి.మీ.) అన్ని వసతులతో కలవు. Area 2,50,000 SFT ✆ 98486 79299, 77320 11177 [B-844096]

TO-LET

■పోరంకి (బందర్‌రోడ్)లో గోపానంద STBL వారి అపార్ట్‌మెంటులో 2 BHK, Lift, కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 90143 19721 [B-884122]

■గవర్నరుపేట, విజయాటాకీస్ దగ్గర, చెరుకుపల్లి వారి వీధిలో డోరు నెం. 29-5-39 నందు ఫస్ట్ ఫ్లోర్ 1500Sft, 2nd Floor 1500 Sft అద్దెకు కమర్షియల్ / హాస్టల్‌గా ఇవ్వబడును. సంప్ర:✆ 98480 27233. [B-884203]

■**Deepthi Rental** నగరంలో ఇళ్ళు, అపార్ట్‌మెంట్, ఆఫీసులు, గోడౌన్స్, బ్యాచిలర్ రూమ్స్ అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా సంప్ర. ✆ 99088 27518 [B-1670]

■విధ్యాధరపురం, గుప్తాసెంటర్, పటికబెల్లం వారి వీధిలో 1st Floorలో 2 B/R, హాలు & కిచెన్ (1200 చ॥గ॥) గల ఇండివిడ్యు వల్ హౌస్ అద్దెకు. ✆ 92464 01938. [B-609270]

■బందరు రోడ్డు రైల్వే రిజర్వేషన్ రోడ్డు చివరన 1st & 2nd ఫ్లోర్‌లు ఒక్కొక్కటి 2550 చ॥అ॥ కలిగిన కమర్షియల్, ఆఫీసుల కొరకు & 3వ, 4 ఫ్లోర్‌లు నివాసమునకు అద్దెకు కలవు. ✆ 99638 63512, 97040 66313 [B-226]

■ **INDEPENDENT 1600 sft 2 BHK** With A/C GF,Car Parking good for office near Siddartha College, Jornalist colony.Con:9966745945 [C-884991]

TO-LET COMMERCIAL

■విజయవాడ బెంజికంపెనీ దగ్గర NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft. గోడౌన్స్‌కు, కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 99080 46666, 97059 77715 [B-097]

■**Autonagar : 100 Feet రోడ్డు** & పంట కాలువ రోడ్డు Junctionకు దగ్గరగా, ముందు వెనుక రోడ్లు కల్గిన G+2 బిల్డింగ్ నందు 4,500 SFT Lease / Rent ✆ 98494 41646 [B-1722]

■విజయవాడ, జె. ఆటోనగర్, పోలీస్ స్టేషన్ దగ్గర, గ్రౌండ్ ఫ్లోర్ 1600 చ॥అ॥ మరియు ఓపెన్ స్పేస్ కార్ పార్కింగ్‌తో ఆఫీస్/గోడౌన్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర:✆ 9848110457 [B-609434]

■గొల్లపూడిలో NH9 హైవే రోడ్ ఆనుకొని 4000 చ॥అ॥ హైవేకి దగ్గరలో 7000 చ॥అ॥ RCC బిల్డింగ్ కమర్షియల్‌గా గానీ, ఆఫీసులకు కానీ, షోరూమ్‌లకు అద్దెకు కలదు ✆ 92464 58770 [B-876796]

■విజయవాడ, ప్రసాదంపాడు, **BMPS** రోడ్డులో 18000 చదరపు అడుగుల 5 అంతస్తుల బిల్డింగ్ ఆఫీసులకు, హాస్టల్స్‌కు, కాలేజీలకు, బ్యాంకులకు లీజు/ అద్దెకు. ✆ 9440533042, 9581999583. [B-609279]

■పటమట, పంటకాలువ రోడ్డులో ప్రియ హాస్పిటల్ ఎదురుగా కార్నర్ బిల్డింగ్ 1st Floor, 450 Sft ఆఫీస్‌కు మొ॥ వాటికి అద్దెకు కలదు & ఆటోనగర్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 1st Floor, 1000 Sft ఆఫీస్ / గోడౌన్‌కు అద్దెకు కలదు. ✆ 8523899999. [B-599153]

ENGINEERS & ARCHITECH

■**AP CRDA & VMCలో** ఇండివిడ్యువల్, గ్రూప్ హౌస్, అపార్ట్‌మెంట్స్ & అన్ని రకాల ప్లాన్స్ ఆన్‌లైన్‌లో అప్రూవల్ చేయుట కొరకు. రామాను శ్రీనివాసరావు, APCRDA & VMC లైసెన్స్‌డ్ సివిల్ ఇంజినీర్. ✆ 8125112244. [B-884301]

ఆర్కిటెక్ / ఇంజినీర్స్

■అన్ని రకముల అపార్ట్‌మెంట్స్, ఇళ్ళు, ఆఫీసులు, షోరూమ్‌లకు మోడ్రన్ ఇంటీరియల్ డిజైనింగ్, ఎలివేషన్ డిజైనింగ్, ప్లాన్లు వర్కులు చేయబడును, రవికుమార్ డిజైన్ ఇంజినీర్. ✆ 7680958922. [B-599155]

BUILDING CONSTRUCTION

■**Swathi Water Proofing for** Terrors, Outside Walls, Crack Fillings, Bathrooms, Cellor, Tiles Fittings solved any water leakage. ✆ 96767 76695, 91006 36722 [B-395]

మిగతా 13వ పేజీలో

BUILDING CONSTRUCTION

■రమాదేవి కన్‌స్ట్రక్షన్స్ 27 సం॥ల అపారమైన అనుభవం కలవారు ఇండిపెండెంట్ ఇల్లు, డూప్లెక్స్ ఇల్లు, అపార్ట్‌మెంట్స్, స్కూల్స్, కాలేజెస్, ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీస్, హాస్పిటల్స్ ఎలాంటి కట్టడాలయిన అన్ని మెటీరియల్స్‌తో సహా కన్‌స్ట్రక్షన్ చేయగలము. ✆ 98851 83999 [G-269]

DECORS

■అతితక్కువధరలో బిల్డింగ్ ఎలివేషన్స్, కాంపోజిట్ ప్యానల్ థర్మాకోల్ POP సీలింగ్, పార్టీషన్, అల్యూమినియం పార్టీషన్స్, మస్కిటో డోర్స్ & విండోస్ PVC బాత్ రూమ్ డోర్స్, కుబోర్డ్స్ మొ॥ ✆ 92927 01120 [B-417]



■హోమ్ లోన్స్, బిజినెస్ లోన్స్, పర్సనల్ లోన్స్ కొరకు సంప్రదించండి ✆ 96765 48168 [B-438]

■IT రిటర్న్స్ లేని వారికి, అన్ని ఆదాయ వర్గముల వారికి హోమ్ లోన్స్, కార్‌లోన్స్, ఇంటి స్థలము మార్ట్‌గేజ్, బిజినెస్ లోన్స్ ఇప్పించబడును. షరతులు వర్తిస్తాయి. రమా అసోసియేట్స్. ✆ 93966 37779. [B-884166]

■ఫ్రిజ్‌లు, A/cలు LED, LCDలు వాషింగ్ మెషిన్లు అన్ని కంపెనీలు మీ ఇంటివద్దనే రిపేరు చేయబడును. పాత A/cలు కొనబడును. రాజా రిపేర్స్ ✆ 95539 68004 [B-430]

BUSINESS OFFER



■నచ్చిన బ్రాండ్ నిత్యావసర వస్తువులు 5–30% డిస్కౌంట్ రికమెండ్ ద్వారా అధిక ఆదాయం స్టాకిస్టులు కావలెను. ✆ 85000 93298 [B-1747]

■శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్లు కలవు. ముడిసరుకు మేమేస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లపాడు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చోక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

GOLD FINANCE



■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

ASTROLOGY



■శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము. డి.నెం: 5-21-71/2. 2/12, బ్రాడీపేట, గుంటూరు. 93943 09638, 93900 25758 [G-618081]

VASTHU

■RK వాస్తు విద్యార్, వాస్తులో మంచి అనుభవం. మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తులోపం వలన కలిగే కష్టనష్టములు వాటి పరిష్కారం కొరకు ✆ 87905 74488 [B-442]

యాత్రలు



■2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 వారణం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 83983 36779 [P-872906]

HEALTHCARE



■షుగర్‌కి శాశ్వత ఆయుర్వేద మందు. భార్యభర్త సఖ్యత, మద్యపానంమానుటకు రూ.200లకే పక్షవాత, తలనొప్పికి మందుఉచితం. పోస్టు ద్వారా పంపబడును. 96521 77101,868686 8555. [N-878064]

WEIGHT LOSS

■Want to loose Weight? we will provide Balanced Nutrition along with Excrcise (Free Excise for Clud Members) ✆ 9553392222. [B-884207]

MEDITATION

■మనిషి మోక్షము కొరకు జీవించవలెనని భగవంతుని ఆదేశం. ఎన్ని శక్తియుక్తులు ఉన్నప్పటికీ, మరణమును, మరణానంతరం భగవంతుని తీర్పును తప్పించుకోలేము. మోక్షముకొరకు దివ్యధ్యానము చేయండి.8897366364 [H-618588]

ఆయుర్వేదము

■జుట్టురాలుట, మంట్లు, నొప్పులు, వాపులు, పైల్స్, చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ॥ ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంతో సంప్ర ✆ 99636 67848 [B-609458]

COMPUTERS



■న్యూ కంప్యూటర్ @ 8,999/- యూజ్డ్ కంప్యూటర్ @ 4,999/- సర్వీస్ & రెంటల్ at ur Door Step. A.S. Computers. ✆ 0866-667007, 9642333786 [B-884459]

PEST CONTROL



■హిందూస్తాన్ పెస్ట్ కంట్రోల్ వారి చెదల నివారణ సంస్థ. వాసన లేని, మరకలు పడని 5 సం॥ గ్యారంటీ ఇచ్చే సంస్థ వారి ఫోన్. ✆ 94901 79238, 94417 15731. [B-599051]

■మీఇంటి గృహోపకరణాలను చెదలు,బొద్దింకలు మరియు ఎలుకల బారినుండి రక్షించుకొనుటకు MS Pest Control వారిని సంప్ర : IPCA, ISO చే గుర్తింపు పొందిన సంస్థ. 99666 66190. [NA-9686]

■చెదల నివారణ సంస్థ Dr. Sarup's Pest Control Pvt Ltd., 50 సం॥లు పూర్తి అనుభవం కల్గిన సంస్థ. ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 2435120, 99480 93509, 92917 01348 [B-599165]

MOSQUITO NET

■Image మస్కిటోనెట్స్ డోర్స్ విండోస్, మాడ్యులర్ కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్ రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98661 56677, 98494 23555 [B-599166]

BANQUET HALL



■Hotel Kosala: వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20–600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599157]

ఆధ్యాత్మికం

■శ్రీ వాగ్దేవి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం. 5 నెం. బస్ రూట్, అమ్మ కళ్యాణ మండపం ఎదురు రోడ్డు, శ్రీ శివగిరి క్షేత్రం. ఫేస్ బుక్ నందు sivagirivijayawadaని Like or Follow చేయగలరు. [B-599061]

OLDAGE HOME

■గుడ్‌షెపర్డ్ విజయవాడ వృద్ధాశ్రమము నందు ఉచిత / pay / Bedridden వారికి A/c. Non A/c సదుపాయాలలో అవకాశం కలదు. ✆ 93965 31347. [B-599065]

MARRIAGE SERVICES



వధువులు కావలెను

■కాపు, 30, కెనరా బ్యాంక్ జాబ్, 50వేలు/ IDBI బ్యాంక్‌లో జాబ్ 50వేలు/ ట్రెజరీలో జాబ్ 35వేలు రజక SBIలో 25వేలు/సేల్స్ ట్యాక్స్‌లో 25వేలు, GMCలో 31వేలు. Ph: 81256 01892 [G-597379]

వరులు కావలెను

■యాదవ,M.Tech,లెక్చరర్/ముస్లింGovtటీచర్స్, 30వేలు/కాపు B.Tech, SBI బ్యాంక్ 35వేలు/ కాపు B.Tech, సాఫ్ట్‌వేర్ 45వేలు/ ముస్లిం డైవర్సీ, ప్రొఫెసర్ జాబ్. Ph: 81256 01892 [G-597380]



■ముస్లిం & క్రిస్టియన్ మైనార్టీలలో గల నిరుద్యోగ యువతీ/యువకులకు క్రింది విభాగాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించబడును. శిక్షణ కాలమందు నెలకు 1500 స్టైపండ్ ఇవ్వబడును. వ: 18–35 సం॥లోపు. ఎలక్ట్రీషియన్స్ & హోమ్ అప్లైయెన్సెస్ రిపేరు: మిక్సీ, గ్రైండర్, వాషింగ్ మిషన్, A/c & ఫ్రిజ్. అ: 5th ఆపైన. కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్. అ: 10th Pass. కుట్టుమిషన్ ఆపరేటర్: కోర్సు పూర్తి చేసిన వారికి కుట్టుమిషన్ ఉచితం. కోర్సు వ్యవధి: 2–3 నెలలు, సీట్లు పరిమితం. రిజిస్ట్రేషన్ కొరకు: ధనేకుల కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రై॥లి॥, NTR హెల్త్ యూనివర్సిటీ ఎదురుగా, విజయవాడ-8. ✆ 9032447666, 9032147666. [B-884468]

■సిటీ ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. హోటల్ ఐలాపురం దగ్గర, గాంధీనగర్, విజయవాడ–3. ✆ 99661 09136. [B-884171]

■Wanted lady computer operator for a stcok broking company degree with computer knowledge Sri Shirdi Capital Services Pvt. Ltd., Tenali ✆ 92915 91038 [B-440]

■లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్‌గా స్త్రీ/పు॥లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, ఇన్‌సెంటివ్స్, ప్రమోషన్స్. వ. 25+ Q. ఇంటర్. ✆ 91823 76653 [B-1218]

■సంజీవని మెడికల్స్ పటమట నందు పని చేయుటకు అనుభవం గల సేల్స్‌బాయ్స్ కావలెను. అపోలో, మెడ్‌ప్లస్ చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 98488 93663, 77298 33078 [B-523]

■ఉయ్యూరు KCP షుగర్ ఫ్యాక్టరీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము + PF + వీక్లీ ఆఫ్. 10th, H"5.5". 19వ తేదీ ఉ॥ 8 గం॥ షుగర్ ఫ్యాక్టరీ నందు MD SIS హాజరుకాగలరు. ✆80080 22446 [B-1749]

■మంచి జీతం వున్న జాబ్ కోసం ఎదురు చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర॥ ✆ 91777 63176, 90007 14836 [B-1748]

■Wanted staff for Honda 2 wheeler showroom in Sales, Service, Spares & DMS with min. 2yrs. exp. Walk in 10AM to 5PM or send resume : anvithahonda@gmail.com Anvita Honda, Opp. Nac Jewellers, MG Road, VJA-10. ✆ 99083 12922, 76740 76536 [B-441]

■ఫార్మాసిస్ట్(1), అక్కౌంటెంట్, నర్సులు (3), ఆయాలు (3), సెక్యూరిటీ గార్డ్స్(3) కావలెను. మక్కెనహాస్పిటల్స్ # 29-5-47, నక్కలరోడ్, సూర్యారావుపేట,VJA ✆ 0866-2431010, 91823 95009 [B-1110]

■MNC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫ్రెషర్స్ / ఎక్స్‌పీరియన్స్ Good Salary + Incentive బైక్‌మస్ట్. Age : 25 to 35, ✆ 81797 59323, 79971 01111 [B-482]

■LKG-7th క్లాస్ బోధించుటకు టీచర్లు కావలెను. (With Fluence English) అడ్మినిస్ట్రేషన్ By N. Manikyam ✆ 9295010020, E–నారాయణ E.M. స్కూల్ [B-611150]

■Join as LIC Agentగా నెలకు అధిక ఆదాయం (P/F Time) సంపాదిస్తూ + స్టైపండ్ & కారు, హౌసింగ్ లోన్ పొందండి. Age : 20, Q : 10th to B.Tech ✆ 98858 23566 [B-372]

■ప్రముఖ Idea టెలికాం సంస్థనందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ + Inc. ✆ 98484 48039, 96405 86814 [B-472]

■ప్రముఖ A/c షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఏసి టెక్నీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9030891162, 9676513516. [B-609400]

■మార్కెటింగ్ రంగంలో ఒక ప్రముఖ సంస్థలో మీరు ఖాళీ సమయాన్ని కరెన్సీగా మార్చుకోవాలను కుంటున్నారా! అయితే మార్కెటింగ్ ఏజంట్స్ టీమ్‌లీడర్స్ (M/F) టెలికాలర్స్ కావలెను. ✆ 98667 71268 [B-481]

■Wanted Nursing Staff (GNM) & ICU/OT Technicians with 3-5y Exp. for Work at Dr. Madhu Super Speciality Hospital, VJA ✆ 89856 69774, 98483 39984 [B-507]

■Wanted experience Tally Staff in a Audit firm Salary is negotiable. Contact ✆ 94901 79570 [B-058]

■నిరుద్యోగులైన యువతీ, యువకులకు, మహిళలకు మీ ఇంటి వద్దనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే మిషనరీ కలదు. మీరు తయారుచేసిన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. ✆ 78936 45868, విజయవాడ [B-609288]

■హెవీలైసెన్స్, బ్యాడ్జీ కలిగి టాటా ఏస్, అపె వాహనాలు నడుపుటకు ఆటోడ్రైవర్లు & లోడింగ్ అన్‌లోడింగ్ చేయుటకు హెల్పర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. BRTS Road, VJA ✆ 97040 70426 [B-4650]

■Urgently required DATA Analysts - 50 Posts. Qlf. DegreB / B.Tech, income growth be possible. ✆ 93927 57704 [B-413]

■కొటక్ మహీంద్ర బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్ పర్సన్స్, హౌస్‌వైఫ్స్, మార్కెటింగ్ /రియల్‌ఎస్టేట్/LICలో అనుభవం గల వారు పార్ట్ /ఫుల్ టైం కావలెను. ✆ 9121442935, 8317595259. [B-884464]

■ట్విల్స్ క్లాతింగ్ లిమిటెడ్ వారి గోడౌన్ నందు పనిచేయుటకు హెల్పర్లు (M/F) కావలెను. ఎనికేపాడు, విజయవాడ. ✆ 94407 15489, 93945 07828 [B-4651]

■Kotak మహేంద్ర కంపెనీకి (M/F) Rtd & VRS ఉద్యోగస్తులు, రియల్ ఎస్టేట్ & Insurance ఏజంట్లు etc., సంప్ర. Age : 25 yrs +, Qu : 10th+ ✆ 99083 96480 [B-1740]

■Wanted Teachers to teach English & Hindi for Primary Classes and also part time teachers for Study classes. Gowtham E.M. School, VJA ✆ 99120 49666 [B-428]

■ప్రముఖ సంస్థకు : Furnace, LDO, Pyrolysis ఆయిల్స్ VJA & గుంటూరు పరిసర ప్రాంతాలలో మార్కెటింగ్ చేయుటకు మేనేజర్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 92934 01999 [B-1739]

■గన్నవరంలో పనిచేయుటకు B.Sc. నర్సింగ్ ఫ్రెష్/2Y Exp. గల అభ్యర్థులు గన్నవరంలో నర్సింగ్ కాలేజ్ నందు ట్యూటర్‌గా పనిచేయుటకు కావలెను. సంప్ర॥ ✆ 98489 79457. [B-559]

■కృష్ణాజిల్లా, పామర్రు గ్రామం సాయిబాబా మందిర ఆవరణలోని బాబా, విఘ్నేశ్వర, దత్తాత్రేయ ఆలయాల్లో పనిచేయుటకు పూజారులు కావలెను. మంచి వేతనం, ఇతర సదుపాయాలు కల్పించబడును. సంప్ర : 98480 25680 [B-581141]

■మల్టీమీడియా యానిమేషన్ టీచింగ్ ఫ్యాకల్టీ (M/F) మంచి జీతం, రిసెప్షనిస్ట్ (F), కౌన్సిలర్స్, బయోడేటా, ఫోటో తప్పనిసరి. Kevin Plaza, 4th Floor, Opp: PWD Grounds, ✆ 9133090105. [B-884213]

■సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. విజయవాడ సిటీ, ముదినేపల్లి (మం), చిగురుకోట 8గం, 12 గం॥ డ్యూటీ చేయుటకు. ఆకర్షణీయమైన జీతం. PF + ESI. సంప్ర॥ ✆ 94903 80213, 94902 48039. [B-599160]

■Wanted Fire Extinguishers Service Technocians. Experienc-ed , ITI Completed Fitters & Welders freshers ✆ 99590 57779 [B-412]

■ప్రముఖ Men & Women బ్యూటీ పార్లర్‌లో పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్స్ కావలెను. వర్క్ నేర్పించి జాబ్ ఇప్పించబడును. ✆ 90147 71771, 95331 48888 [B-609450]

■బ్యాంక్ అనుబంధసంస్థయందు PT/FT పని చేయుటకు VRS, Rtd., టీచర్స్, డాక్టర్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. Q : 10th+, ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్. వ : 25-60. సంప్ర ✆ 92901 66706 [B-401]

■సేల్స్‌మెన్స్, హెల్పర్స్ మహేష్ మార్కెటింగ్ (శానిటరీ & టైల్స్) విజయవాడ షోరూమ్‌నకు కావలెను. ✆ 0866-6626778, 99891 11778 [B-4644]

■ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ (M/F) Q: MBA, Degree, Age: 25 to 40Y. మంచి జీతం + ఇన్సెంటివ్స్. నో టార్గెట్స్. ✆ 97032 31444, 8367596843. [B-844219]

■Wanted Tele Callers (Female) (for supplies to Bank Branches) Any Degree / B.Tech / MCA / MBA, English fluency must. Good Salary. Job Timings 10am-7pm. Contact : 92464 75192 or mail : subbaraopvin@yahoo.com [B-4053]

■టెక్స్‌టైల్స్ మరియు రెడీమేడ్ షోరూంలో పనిచేయుటకు లేడీస్ మరియు జెంట్స్, అనుభవం కల్గిన HR కావలెను. సంప్రదించండి: సెల్ : 80745 61247. [N-6996]

■Wanted Marketing Manager for Ltd company (Elevators) Qualification: Experienced / MBA Contact: ✆86392 87062 [G-363]

■MBBS గైనిక్, BAMS, DHMS, సీనియర్ ANM, GNM, B.Sc నర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, సీనియర్ కాంపౌండర్ కావలెను. జీతం + వసతి సంప్రదించండి : 94406 64496. [P- 872795]

■టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) విజయవాడలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. 92929 59527 [V- 1022]

■ఉద్యోగ అవకాశాలు: 10th, ఇంటర్, ఒకేషనల్, డిగ్రీ, B.Tech చదివిన యువతీ యువకులు కావలెను. 26సం॥లోపు వారు. ఫీజులు లేవు. అందరూ అర్హులే. 9705847111, 9705843111. [M-855876]

■మా వద్ద పార్ట్‌టైమ్స్‌లో జాబ్ చేయుటకు మహిళా అభ్యర్థులు కావలెను. అ: 10th, ఇంటర్, వ: 18–28 వరకు సంప్ర॥ 79892 39739. మంగళగిరి, నులకపేట, తాడేపల్లి వారికి ప్రాధాన్యత. [G-597290]

■గవర్నమెంట్‌చే గుర్తింపు పొందిన సంస్థ MS Pest Controlలో పనిచేయుటకు అనుభవము గల (యువకులు) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం. వివరాలకు సంప్ర : 99666 66190. [NA-9685]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■UPVC విండోస్ & డోర్స్ తయారు చేయుటకు టెక్నీషియన్స్ తూర్పు గోదావరి జిల్లాలో పనిచేయుటకు కావలెను. సంప్ర: 7207255599, 9677483419. [H-691402]

Portal Updates:
www.sakshieducation.com
➔ Intelligence Bureau ACIO Material, Solved Papers & Online Tests
➔ Second Phase Web Counseling for MBBS/BDS Courses at KNRUHS
➔ UIIC Assistants Notification Details, Material, & Online Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
కృష్ణాజిల్లా | ఆదివారం | ఆగస్టు | 13 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై పభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17 ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కుంచుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' ( ) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్ (
4) హెన్రీ -XVI క్లాస్

30 రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34 ఆర్టికల్ - 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

36 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (I ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (C t) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes


38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1



గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ శివారు నుంచి ప్రవహించే గుంటూరు చానల్‌లో తూటాకు మధ్య మృతదేహం ఉన్నట్లు స్థానికులు శనివారం తాడేపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పరిశీలించగా ఎటువంటి ఆధారాలు కనిపించలేదు. మృతుని ప్యాంట్ జేబులో టేప్ ఉండడంతో బహుశా కార్పెంటర్ అయి ఉంటాడని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుని వంటిపై బ్రౌన్, తెలుపు నిలువు గీతల చొక్కా, లైట్ బ్లూకలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్ తెలియజేశారు. వీఆర్వో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపడితే 08645–272186కు సమాచారం ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌పై దేశవ్యాప్తంగా కసరత్తు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

నిజాంపట్నం : బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించేలా దేశవ్యాప్తంగా కసరత్తు చేయడం జరుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. మండలంలోని పుల్లమెరకలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోదీతో పాటు కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, రామదాసు, మాజీ ప్రధాని దేవెగౌడతో పాటు పలువురు ఎంపీలను కలిసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ప్రధానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలని, దేశవ్యాప్తంగా పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులకు మహాత్మ జ్యోతి బాపూలే పేరుమీదుగా ఫెలోషిప్‌లు ఏర్పాటు చేయాలని కోరటం జరిగిందన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా బీసీ జనాభా గణన చేయించి లెక్కలు బయటపెట్టాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ ప్రజాస్వామ్య ముఖ్య లక్షణం మెజార్టీ ప్రజల సంక్షేమమేనని, దానిలో భాగంగా దేశంలో మూడు వంతులు ఓబీసీలు ఉన్నారని, ఓబీసీకి చట్టబద్ధత కల్పించడం వంటి విషయాలలో కట్టుబడి ఉన్నట్లు వివరించారన్నారు.

ఘనంగా అంబేడ్కర్ అవార్డుల ప్రదానం



దర్శకుడు దిలీప్‌రాజాను సత్కరించి అభినందిస్తున్న మంత్రులు జవహర్, ఆనందబాబు, ఎమ్మెల్యే సూర్యారావు, వర్ల రామయ్య

తెనాలి రూరల్ : డీడీ సప్తగిరి చానల్‌లో ప్రసారమవుతున్న బీఆర్ అంబేడ్కర్ సీరియల్‌లో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అంబేడ్కర్ అవార్డుల ప్రదానోత్సవం శనివారం పట్టణ కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు కె.ఎస్.జవహర్, నక్కా ఆనందబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. లాల లజపతిరాయ్ పాత్రలో నటించిన రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, అంబేడ్కర్ పాత్రధారి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్యతో పాటు ఇతర నటీనటులకు అవార్డులు అందజేశారు. అలాగే సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ దిలీప్‌రాజాను సత్కరించి, అభినందించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ 100 ఎపిసోడ్‌లు చిత్రీకరణ పూర్తయిన అంబేడ్కర్ సీరియల్‌ను డీడీ సప్తగిరితో పాటు అన్ని ప్రముఖ చానళ్లలో ప్రసారం చేయాలన్నారు. దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ అంబేడ్కర్ బాల్యం, విద్యాభ్యాసం, విదేశీయానం, అంతిమ జీవితం వంటి అన్ని ఘట్టాలనూ సీరియల్‌లో స్పృశించినట్టు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రామారావు, మున్సిపల్ కమిషనర్ కె. శకుంతల పాల్గొన్నారు.

- బందరు రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం
- హఠాత్తుగా పోరంకిలో భవనాల తొలగింపు
- ప్రతిఘటించిన బాధితులు
- భారీగా పోలీసుల మోహరింపు

పోరంకిలో ఉద్రిక్తత

పెనమలూరు సెంటర్‌లో హోటల్ తొలగిస్తున్న దృశ్యం



పెనమలూరు మండలం పోరంకి గ్రామ పరిధిలో జాతీయ రహదారి బందరు రోడ్డు విస్తరణ పనులు శనివారం హఠాత్తుగా చేపట్టారు. ఉదయాన్నే రెవెన్యూ, పోలీసులు ఎన్‌హెచ్‌ఐ, ఇతర శాఖల అధికారులు పెద్ద ఎత్తున వచ్చి పది పొక్లెయిన్‌లతో బందరు రోడ్డు పక్కన ఉన్న బహుళ అంతస్తు భవనాలు, హోటళ్లు, దుకాణాలు, ఇతర నిర్మాణాలను నేలమట్టం చేశారు. అయితే ఈ చర్యలను భూ, భవన యజమానులు తీవ్రంగా ప్రతిఘటించటంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.



పోలీసులతో బాధితుల వాగ్వాదం



పోరంకిలో మోహరించిన పోలీసులు

పెనమలూరు

పెనమలూరు మండలంలో బందరు రోడ్డు కానూరు, పోరంకి, గంగూరు, గోసాల గ్రామాల్లో విస్తరించి ఉంది. అయితే పోరంకి గ్రామం మినహా ఇతర గ్రామాల్లో బందరు రోడ్డు విస్తరణకు లైన్ క్లియర్ అయింది. పోరంకి గ్రామంలో మాత్రం నష్టపరిహారం విషయంలో భూ, భవన యజమానులకు అధికారులకు ఏకాభిప్రాయం కుదరక పోవటంతో వివాదంలో ఉంది. ఈ వివాదం కొనసాగుతున్న సమయంలో అధికారులు ఒక్కసారిగా రంగంలోకి దిగి కట్టడాలను నేలమట్టం చేశారు.

నాలుగు రోజుల సెలవు చూసుకుని..

భూ, భవన యజమానులకు, అధికారులకు పరిహారం విషయంలో రాజీ కుదరక పోవటంతో విస్తరణకు ఆటంకంగా ఉంది. దీంతో శని, ఆది, సోమ, మంగళవారాలు సెలవు దినాలు కావటంతో అధికారులు ఈ అవకాశం చూసుకుని బందరు రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించారు. బాధితులు ఎవ్వరు కోర్టు స్టేకు వెళ్లకుండా అధికారులు పక్కా ప్రణాళికతో భవనాలు తొలగింపు చేపట్టి చాలా కాలంగా వివాదంగా ఉన్న సమస్యకు తెరదించారు.

పోరంకిలో తొలగించనున్న 90 నిర్మాణాలు..

పోరంకి గ్రామంలో బందరు రోడ్డు విస్తరణకు 90 నిర్మాణాలు తొలగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే దాదాపు 150 మంది బాధితులు ముందుకు వచ్చి తమ సహకారం తెలిపారు. మరో 102 మంది రోడ్డు పరిహారం తీసుకోవటానికి ముందుకు రాక పోవడంతో అధికారులు ఈ చర్యలకు పాల్పడ్డారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అమరావతి గృహాలకు దరఖాస్తుల ఆహ్వానం



బీఎల్ చెన్నకేశవులు

తుళ్లూరు : తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాయం లో 27 రాజధాని గ్రామాల్లో నివేశన స్థలం, ఇళ్లు లేని నిరుపేదలకు జీ ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్‌లలో లబ్ధిదారుల స్థోమతను బట్టి సింగిల్ బెడ్ రూం, లేదా డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు పొందేందుకు లబ్ధిదారుల నుంచి సీఆర్‌డీఏ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాల్లో 5,024 మందికి ఇళ్లు కట్టించేందుకు ఏపీటిడ్‌కో సంస్థ రంగం సిద్ధం చేస్తుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తు దారులు పూర్తి సమాచారంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించి, లబ్ధిదారులు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంది. ఇందుకు గానూ ఆధార్, రేషన్ కార్డులతో పాటు పాస్ పోర్ట్ ఫొటో, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్‌లు ఇవ్వాల్సి ఉంది.

24న అమరావతి గృహ లబ్ధిదారుల తుది జాబితా విడుదల

సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ రాజధాని 27 గ్రామాల్లో ఉన్న సీఆర్‌డీఏ కార్యాలయాల్లో ఈ నెల 7వ తేదీ నుంచి 17 వరకు అమరావతి గృహ లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం 18వ తేదీ నుంచి 19 వరకు దరఖాస్తులు పరిశీలిస్తామని చెప్పారు. ఇదే క్రమంలో 21 నుంచి 23వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ఉన్న సీఆర్‌డీఏ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాలను విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించారు. అనంతరం ఈ నెల 24న తుది జాబితాను ప్రకటించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని 21 సంవత్సరం నుంచి 60 సంవత్సరాలలోపు ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెలవు రోజుల్లో కూడా సీఆర్‌డీఏ కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు.

రూ.2,500 పింఛను అందక అవస్థలు

తుళ్ళూరు : రాజధానిలోని 27 గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చే రూ.2,500 అమరావతి పింఛను మూడు నెలలుగా అందక లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సీఆర్‌డీఏ కార్యాలయాల చుట్టూ తిరిగి మొరపెట్టుకుంటున్నా అధికారులు కనికరించడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు కూడా డబ్బులేక అల్లాడుతున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా సీఆర్‌డీఏ అధికారులు స్పందించి వెంటనే పింఛను ఇవ్వాలని కోరుతున్నారు.

అజెండాలో చిలపనూలు పన్ను రద్దు అంశాన్ని చేర్చాలి


గుంటూరు ఎడ్యుకేషన్ : హైదరాబాద్‌లో త్వరలో జరుగనున్న జీఎస్టీ జాతీయ కౌన్సిల్ సమావేశపు అజెండాలో చేనేతలకు భారంగా మారిన చిలప నూలుపై విధించిన ఐదు శాతం జీఎస్టీని రద్దు చేసే అంశాన్ని చేర్చాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై.కోటేశ్వరరావు (వైకే) ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేనేత సంఘాలు, ప్రజా సంఘాలు, వ్యాపార, వాణిజ్య సంఘాలు ఈ పన్ను రద్దుకు డిమాండ్ చేస్తూ ఆందోళనలు సైతం నిర్వహించాయని పేర్కొన్నారు. చిలప నూలుపై పన్ను విధింపుతో ఇప్పటికే అంపశయ్యపై ఉన్న చేనేత వృత్తిని ఉరికొయ్యవైపు ఎదకు చేర్చేందుకు ఉపకరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రణాళిక సంఘం నిర్ణయానికి, చేతి వృత్తులను రాజ్య వ్యవస్థ ప్రోత్సహించాలన్న రాజ్యాంగంలోని 43వ ఆర్టికల్‌కు ఈ పన్ను విధింపు వ్యతిరేకమని స్పష్టం చేశారు.

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి



కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.

ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా




లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్రు జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3





గుర్తించండి


కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant




d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



బాబు సర్కారుకు డీఎంఆర్‌సీ షాక్

- రూ.100 కోట్లు బకాయి చెల్లించాలంటూ నోటీసులు
- శ్రీధరన్ రాజీనామాపై తేల్చని రాష్ట్ర ప్రభుత్వం
- విజయవాడ నుంచి వెళ్లిపోతున్న డీఎంఆర్‌సీ సిబ్బంది

సాక్షి, విజయవాడ :

రాష్ట్ర ప్రభుత్వానికి ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు తమకు రావాల్సిన సుమారు రూ.100 కోట్లు బకాయిలను తక్షణమే చెల్లించాలని లేఖ రాసింది. అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్(ఏఎంఆర్‌సీ) ఏర్పాటులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో డీఎంఆర్‌సీతో ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం విజయవాడలో డీఎంఆర్‌సీ తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని మెట్రో రైలు ప్రాజెక్టుకు అవసరమైన కసరత్తు ప్రారంభించింది. అయితే, ఇప్పుడు లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్.. అంటూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనను తెరపైకి తేవడంతో పరిస్థితి మారిపోయింది. దీంతో తమకు బకాయిలు చెల్లించాలంటూ డీఎంఆర్‌సీ అధికారులు ఒత్తిడి తెస్తున్నారు.

నాలుగు వాయిదాలు బకాయి..

తొలుత డీఎంఆర్‌సీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతి మూడు నెలలకు ఏఎంఆర్‌సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.18.09 కోట్లు డీఎంఆర్‌సీకి చెల్లించాల్సి ఉంది. దీనికి అదనంగా జీఎస్టీ లేదా వ్యాట్ చెల్లించాలి. అంతా కలిపితే సుమారు రూ.20 కోట్లు అవుతుంది. ఇప్పటికే నాలుగు వాయిదాలు చెల్లించలేదు. ఈ లెక్కన రాష్ట్ర ప్రభుత్వం డీఎంఆర్‌సీకి సుమారు రూ.80 కోట్లు బకాయి ఉంది. మరోవైపు డీఎంఆర్‌సీతో ఒప్పందం రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే మూడు నెలల ముందుగా నోటీసు ఇవ్వాలి. ఈ నిబంధన ప్రకారం ఇప్పటి వరకు నోటీసు ఇవ్వనందున మరో రూ.20 చెల్లించాల్సి ఉంది. ఈ లెక్కన డీఎంఆర్‌సీకి సుమారు రూ.100 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటు ఒప్పందం జరిగిన వెంటనే 15 రోజుల్లో డీఎంఆర్‌సీకి రూ.16 కోట్లు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే 93 రోజులు తర్వాత తొలుత రూ.10 కోట్లు, అనంతరం మరో రూ.6 కోట్లు చెల్లించింది. ఇలా మొదటి నుంచి తమకు సరిగా డబ్బులు ఇవ్వలేదని డీఎంఆర్‌సీ అధికారులు మండిపడుతున్నట్లు సమాచారం.

శ్రీధరన్ రాజీనామాపై తేల్చకుండానే...

ఏఎంఆర్‌సీకి సలహాదారుగా వ్యవహరిస్తున్న ఇ.శ్రీధరన్ (డీఎంఆర్‌సీ చీఫ్) ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించారా.. లేదా.. అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదు. ఈ విషయాన్ని పక్కన పెట్టిన ప్రభుత్వం... లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఆస్ట్రేలియా రవాణా రంగ నిపుణుడు డాట్సన్ నుంచి ప్రాథమిక నివేదికను తెప్పించుకుంది. మరో అడుగు ముందుకేసి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్) తయారీకి, నిధుల కోసం జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యు సంస్థతో చర్చలు జరుపుతోంది. డీఎంఆర్‌సీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోకుండానే లైట్ మెట్రో ప్రాజెక్ట్ కోసం కొత్త ప్రయత్నాలు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు డీఎంఆర్‌సీ విజయవాడ నుంచి తన సిబ్బందిని వెనక్కి తీసుకెళుతోంది. డీఎంఆర్‌సీలో 65 మంది అధికారులు, సిబ్బంది ఉన్నారు. వారిలో 35 మందిని ఇప్పటికే ముంబయి బదిలీ చేశారు. మరో 15 మందిని ఒకటి, రెండు రోజుల్లో ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న మెట్రో ప్రాజెక్ట్‌ల వద్దకు పంపిస్తారని తెలిసింది. వచ్చే నెలలో మరో 5 మందిని ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు పంపిస్తారని సమాచారం. చివరికి ఇక్కడ 5 మంది మాత్రమే ఉండే అవకాశం ఉంది.



విజయవాడలోని డీఎంఆర్‌సీ కార్యాలయం

ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించాల్సి వస్తే...

ఒప్పందం ప్రకారం మెట్రో ప్రాజెక్ట్ పూర్తయ్యే నాటికి నిర్వహణ వ్యయం కింద డీఎంఆర్‌సీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే, విజయవాడలో మెట్రో ఏర్పాటు సరికాదని కేంద్రం అడ్డుచెప్పింది. ఈ నేపథ్యంలో మెట్రో ప్రాజెక్ట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు వైదొలగినట్టే. కానీ, మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారం తమకు రూ.300 కోట్లు చెల్లించాలని డీఎంఆర్‌సీ కోరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డీఎంఆర్‌సీ లేఖపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది.

పనిచేస్తేనే ఉద్యోగులకు ప్రోత్సాహం

31 నాటికి ఆత్మగౌరవ జిల్లాగా ప్రకటించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం

చిలకలపూడి (మచిలీపట్నం) : విధి నిర్వహణలో సక్రమంగా పనిచేస్తేనే ప్రోత్సాహం ఉంటుందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. జిల్లా పరిషత్ సమావేశపు హాల్లో శనివారం గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి, డ్వామా సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాన్ని జిల్లా వ్యాప్తంగా పూర్తి చేసి ఆగస్టు 31 నాటికి ఆత్మగౌరవ జిల్లాగా ప్రకటించాలన్నారు. ఇప్పటి వరకు 754 పంచాయతీలను ఆత్మగౌరవ గ్రామాలుగా ప్రకటించామని తెలిపారు. జిల్లాలో 216 పంచాయతీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో వైఫల్యం చెందిన ఇద్దరు ఈఈలను ప్రభుత్వానికి ఎందుకు సరెండ్ చేయకూడదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, గ్రామీణ, అర్బన్ హౌసింగ్ పథకాల ద్వారా ఇళ్ల నిర్మాణం వారం రోజుల్లో పురోగతి చూపాలన్నారు. మున్సిపాలిటీల్లోనూ స్థల సేకరణ పూర్తయిందని, భూ పరీక్షలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రంగాల్లో నూజివీడు రాష్ట్రంలో 13వ స్థానం సాధించడంపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను అభినందించారు.

గ్రామీణాభివృద్ధి శాఖ సమీక్ష..

పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాల్లో అలసత్వం వహించిన చల్లపల్లి ఏరియా కో–ఆర్డినేటర్, మొవ్వ, నాగాలంక ఏపీఎంలను తొలగించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఉపాధి పథకంలో కూలీలకు ఎక్కువ పనులు కల్పించాలన్నారు. పంట సంజీవని కింద జిల్లాలో 5 వేల పంట కుంటలు ఏర్పాటు చేసినందుకు సిబ్బందిని అభినందించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వి.శరత్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ డి.చంద్రశేఖర్‌రాజు, డ్వామా పీడీ బి.రాజగోపాల్, టిడ్కో ఈఈ చెన్నారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

గిలకలదిండి మెరైన్ స్టేషన్‌ను సందర్శించిన కలెక్టర్

కోనేరు సెంటర్ (మచిలీపట్నం) : జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం శనివారం గిలకలదిండి మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మెరైన్ బోట్లను పరిశీలించి వాటి ఉపయోగంపై అధికారులతో మాట్లాడారు. బోటులో ప్రయాణించి సముద్రపాయ వెంబడి సముద్రమొగ వరకూ వెళ్లారు. మెరైన్ బోటు ఉపయోగాలను తెలుసుకున్నారు. బోటులో ప్రయాణించిన కలెక్టర్ మొగ వెంబడి ఉన్న మడ అడవులను పరిశీలించి తీరప్రాంత రక్షణ చర్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీరప్రాంత రక్షణకు కవచంలా ఉండే మడ అడవులను రక్షించుకోవాలన్నారు. మడ అడవుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వాటంతటవే ఏపుగా పెరిగి తీర ప్రాంతాలకు రక్షణగా నిలుస్తాయన్నారు. ఎవరైనా మడ జోలికి వెళ్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సముద్ర మొగ పూడికతీతకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ బి.నారదముని, మెరైన్ ఎస్ఐ ఎండీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పంద్రాగస్టు ఏర్పాట్లలో రాజీ పడొద్దు

మచిలీపట్నం(కోనేరు సెంటర్): స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లలో రాజీ పడొద్దని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లను శనివారం కలెక్టర్ పరిశీలించారు. శకటాల ప్రదర్శనలో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించాలని ఆదేశించారు. వర్షం కురిసినా కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదన్నారు. నేల చిత్తడి కాకుండా క్వారీ డస్ట్‌ను గ్రౌండ్‌లో చల్లించాలని చెప్పారు. ఒకే రంగులో ఉండే షామియానాలు పరచి వాటికి పచ్చ రంగు అంచు వచ్చేలా క్లాత్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల కోసం గ్యాలరీలు నిర్మించాలన్నారు. 14వ తేదీకి ఏర్పాట్లు పూర్తి కాకపోతే సహించేది లేదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ పి.సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, తహసీల్దార్ బి.నారదముని, ఆర్ అండ్ బీ ఈఈ మురళీకృష్ణ, ఏఎస్పీ శేఖర్, ఆర్ఐ నాగిరెడ్డి, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

ఫ్యాప్టో ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర సదస్సు

కంకిపాడు (పెనమలూరు) : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.వరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన కంకిపాడులో విలేకరులతో మాట్లాడారు. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం–2017 అంశంపై సదస్సులో వక్తలు ప్రసంగిస్తారన్నారు. పాఠశాలలను సంరక్షించుకోవడం, పిల్లల హక్కులపై సదస్సులో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఫ్యాప్టోలోని భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాలు సదస్సులో పాల్గొనాలని కోరారు.

19న జర్నలిస్టులకు పాస్‌పోర్టు మేళా

మైలవరం : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం(ఏపీజేఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 19న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు విజయవాడలో పాస్‌పోర్టు మేళా నిర్వహించనున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పసుపులేటి చైతన్య శనివారం తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఓటరు ఐడీ కార్డు, ఫొటోతో ఉన్న బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డు కాపీ వీటిలో ఏదైనా ఒకటి ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలను విజయవాడ ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో 13వ తేదీ అందజేయాలన్నారు. లేదా a c పంపాలన్నారు. 19న జరిగే ఇంటర్వ్యూ సమయంలో పాస్‌పోర్టు ఫీజు రూ.1500 చెల్లించాలన్నారు. అవకాశాన్ని విలేకరులు వినియోగించుకోవాలని కోరారు.

ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు ఎల్ఎల్ఆర్ మేళా

విజయవాడ : రవాణా శాఖ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఇ.మీరాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఏడాది పూర్తి చేసుకుని 20 ఏళ్ల వయస్సు కలిగిన ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు ఆటో లైసెన్స్ మంజూరు చేసేందుకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని రవాణా శాఖ కార్యాలయాల్లో ఈ మేళా జరుగుతుందని తెలిపారు. 8వ తరగతి పాస్ సర్టిఫికెట్ ఉండాలని, లేనివారు తాము పాస్ అయినట్లు సొంత డిక్లరేషన్ ఇచ్చి లైసెన్స్ పొందేలా నిబంధనలు సడలించినట్లు డీటీసీ తెలిపారు.

ఎల్ఎల్ఆర్ మేళా తేదీలు ఇలా...

19వ తేదీన విజయవాడ డీటీసీ కార్యాలయంలో, 21న గుడివాడ రవాణాశాఖ కార్యాలయంలో, 22న మచిలీపట్నం రవాణా శాఖ కార్యాలయంలో, 23న నూజివీడు రవాణా శాఖ కార్యాలయంలో, 24న నందిగామ, జగ్గయ్యపేట కార్యాలయాల్లో ఈ మేళా జరుగుతుంది.

చింతలపూడి ఎత్తిపోతలను ఏడాదిలో పూర్తిచేస్తాం : మంత్రి ఉమా

రెడ్డిగూడెం (మైలవరం) : చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలో పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మద్దులపర్వ వద్ద రెగ్యులేటర్ వద్ద నిర్మించ తలపెట్టిన పైలాన్ ప్రాంతాన్ని, సీఎం సభ స్థల ప్రాంతాన్ని అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ఈనెల 4వ వారంలో సీఎం చంద్ర బాబునాయుడు చేతుల మీదుగా పైలాన్‌ను ప్రారంభించడం జరుగుతుందని ఏడాది లోపు పనులను పూర్తిచేసి గోదావరి జలాలను 6,975 క్యూసెక్కులు తరలించడం జరుగుతుందని, ఈ ఏడాది జూన్, జూలై, ఆగస్టు నెలలో 400 టీఎంసీ నీళ్లు సముద్రంలో కలిశాయని, ఏడాది లోపు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 33 మండలాల్లో 7 లక్షల ఎకరాలలో భూములకు సాగునీరు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా సీఈ వీర్రాజు, ఎస్ఈ శ్రీనివాస్ యాదవ్, పులిచింతల ఎస్ఈ వెంకటరమణ, ఈఈ అర్జునరావు, విస్సన్నపేట 25వ డీసీ చైర్మన్ నాదెళ్ల చెన్నాకేశవరావు, ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ల గోపాలకృష్ణ, పుల్లయ్యచౌదరి, నవయుగ ప్రతినిధులు రఘు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నెక్కళ్ళపు శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కేవీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

దేశ చరిత్రలో క్విట్‌ఇండియా నినాదం ఒక శాంతియుత తిరుగుబాటు బావుటా.. భారతీయుల ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో నిలిచిన స్వాతంత్ర్య కాంక్షకు ప్రతీక.. గాంధీ మహాత్ముడి పిలుపు మేరకు 1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయులు మోగించిన రణన్నినాదం. ఆ ఉద్యమ పథంలో తెనాలి వీరులదీ ఒక ధీర గాథ. 1942 ఆగస్టు 12న ఏడుగురు ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘన చరిత. వారి సంస్మరణకు శనివారం తెనాలి పట్టణం వేదికైంది. - తెనాలి అర్బన్

మీ త్యాగం నిత్య చైతన్య స్ఫూర్తి

- 'క్విట్‌ఇండియా'లో తెనాలిలో ఏడుగురి ప్రాణత్యాగం
- 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అమరవీరులకు నివాళి
- తెనాలిలో సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు, మంత్రులు, ఎమ్మెల్సీ



విద్యార్థుల నృత్య ప్రదర్శన..



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

తెనాలి పట్టణంలోని రణరంగ్ చౌక్‌లో స్వాంతంత్ర్య సమర యోధులు, రాష్ట్ర మంత్రులు, పట్టణ ప్రముఖులు, ఎన్‌సీసీ కమాండెంట్లు, ఎమ్మెల్సీలు, విద్యార్థులు శనివారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్‌లోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా రణరంగ్ చౌక్‌కు చేరుకున్నారు. అక్కడ అమరవీరుల స్థూపాల వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచారు. తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

అహింస మార్గాన్ని అనుసరించి..

క్విట్ ఇండియా ఉద్యమంలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలు పణంగా పెట్టి తెనాలి కీర్తిని ప్రపంచానికి చాటారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.శామ్యూల్ జవహర్ కొనియాడారు. నాటి స్వాతంత్ర్య సమర యోధులు అహింస సిద్ధాంతాన్ని అవలంబించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్టానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శాంతియూతంగానే అభివృద్ధికి పాటుపడుతోందన్నారు. రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యయోద్యమాన్ని అమరుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలిన్సన అవసరం ఉందన్నారు. అమరుల జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య వాంఛతో తెనాలిలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలొడ్డారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కంఠమనేని శకుంతల, కృష్ణ బలిజ, పోసల సహకార సమైక్య చైర్‌పర్సన్ కావేటి సామ్రాజ్యం, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, 22వ ఎన్‌సీసీ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జావెద్ మాట్లాడారు.


స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం..



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రులు జవహర్, ఆనందబాబు, ఎమ్మెల్సీ రామకృష్ణ


స్వాతంత్ర్య సమరయోధులు పావులూరి శివరామకృష్ణయ్య, వేములపల్లి వామనరావు, రాంపిళ్ల నర్సయమ్మ, మెర్నేని నాగేశ్వరరావు, గద్దె సత్యనారాయణ, చెరుకూరి నరసింహారావు, రాంపిళ్ల జయప్రకాష్, చెన్నుపాటి విద్య, పత్తిపాటి శేషయ్య, నంబూరు నరసింహారావు, ఉప్పలూరి మల్లికార్జునశర్మతో పాటు మరికొంతమందిని సన్మానించారు. ముందుగా దేశభక్తి గీతాలకు విద్యార్థులు, కళాకారులు నృత్యప్రదర్శనలిచ్చి అలరించారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.నరసింహులు, డీఎస్పీ జి.వి.రమణమూర్తి, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, ఎన్‌సీసీ అధికారులు, ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవహారతుల ప్రథమ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం: నవ హారతుల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం నియోజకవర్గంలోని పవిత్ర సంగమం వద్ద నిరాడంబరంగా సాగాయి. దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయం, డీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ వేడుకలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో నూతన హంగులతో వేంకటేశ్వరుని ఆలయం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పలువురు మహిళలు నదిలో దీపాలు పూజలు చేశారు. వేద పండితులు హారతులిచ్చారు. మంత్రి ఉమా మాట్లాడుతూ పవిత్ర సంగమంతో కృష్ణా తీరం సస్యశ్యామలం అవుతుందన్నారు. అనంతరం 300 మంది కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనూరాధ, దుర్గగుడి ఈవో సూర్యకుమారి, ట్రస్ట్ అధ్యక్షుడు గౌరంగబాబు పాల్గొన్నారు.

'ముక్కాలు' గ్రంథావిష్కరణ



గ్రంథావిష్కరణలో కృత్తివెంటి, బుద్ధప్రసాద్, పూర్ణచందు

అవనిగడ్డ: గ్రామీణ ప్రాంతాల్లో యువ సాహితీకారులను ప్రోత్సహించేందుకు ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని గాంధీ క్షేత్రంలో శనివారం దివిసీమ సాహితీ సమితీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జీవీ పూర్ణచందు రచించిన ముక్కాలు గ్రంథావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదికి 96 అవార్డులు అందిస్తామని ప్రకటించారు. 30 ఏళ్ల లోపు వయస్సు ఉన్న కవులు, సాహితీ ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ నుంచి చేపట్టే సాహితీ ప్రోత్సాహక కార్యక్రమాలతో గ్రామీణ ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. అనంతరం ముక్కాలు గ్రంథాన్ని డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాద్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు పరిచయం చేశారు. అనంతరం ముక్కాలు ఆంగ్లానువాదకుడు జె.ఎస్.మూర్తి (విహారి), హిందీ అనువాదకుడు డాక్టర మాదిరాజు రామలింగేశ్వరరావును సత్కరించారు. సభకు కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి అధ్యక్షుడు దీర్ఘాసి విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే విజయం

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని



నందిగామ: ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని వెంకటరామారావు అన్నారు. నందిగామలో శనివారం మూడు రోజుల కోస్తా జిల్లాల స్థాయి సైద్ధాంతిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యాజమాన్యాల దోపిడీ పాలన అంతం కావాలంటే కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉంటే యాజమాన్యాల దోపిడీని అరికట్టవచ్చన్నారు. దేశంలోనే మొట్టమొదటి కార్మిక వర్గం ఏఐటీయూసీ అని గుర్తు చేశారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటి ఉంటామన్నారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సూర్యదేవర నాగేశ్వరరావు కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సత్తార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర



నాటకంలో ఓ సన్నివేశం..

విజయవాడ కల్చరల్: నగరంలోని దుర్గాపురం ఘంటసాల సంగీత కళాశాలలో శనివారం కళాకారులు ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం సాంతం ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సహృదయ నాటక సేవా సంస్థ సంయుక్తంగా చేపట్టిన ఈ ప్రదర్శన ఆహుతులను ఆలోచింపజేసింది. హరిశ్చంద్రుడిగా కోటేశ్వరరావు, విశ్వామిత్రుడిగా ఇవటూరి ప్రసాద్, చంద్రమతిగా లక్ష్మి నటించి మెప్పించారు. సురేష్, శేఖర్ వాద్య సహకారం అందించారు. కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున యాదవ్, మాజీ శాసనసభ్యుడు సుబ్బరాజు, సహృదయ సేవా సమితి నిర్వాహకుడు మండల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి



కిటకిటలాడుతున్న రైల్వేస్టేషన్

కిక్కిరిసిన రైలు



చిన్నారిని బస్సులోకి ఎక్కించేందుకు..



అయిననూ పోయిరావలె...

వరుసగా నాలుగు రోజులు సెలవుల కారణంగా ప్రయాణికులతో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు విజయవాడ రైల్వేస్టేషన్, పండిట్ నెహ్రూ బస్టాండ్ కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో రైల్వేస్టేషన్, బస్టాండ్‌లోని అన్ని ప్లాట్‌ఫాంలు కిక్కిరిసిపోయాయి. శనివారం ఒక్కరోజే విజయవాడ నుంచి రైళ్లలో లక్ష మందికిపైగా రాకపోకలు సాగించినట్లు అధికారులు తెలిపారు. బస్టాండ్‌లోనూ అత్యంత రద్దీ నెలకొంది. ఒక దశలో బస్సులు ఎక్కడమే కష్టంగా మారింది. చంటి పిల్లలను కిటికీల నుంచి లోపలికి అందించడం గమనార్హం.

– రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ)

విజయవాడ బస్టాండ్‌లో రద్దీ



16 నుంచి ఫ్యాన్సీ నంబర్లకు వేలం

వాహన నంబర్లలో కొత్త సిరీస్‌లు ప్రారంభం

విజయవాడ : జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నూతన సిరీస్ నంబర్లు జారీ చేయనున్నారు. ఆ సిరీస్‌లలోని ఫ్యాన్సీ నంబర్లకు వేలం నిర్వహించనున్నారు. ఈ నాలుగు రోజులపాటు కొత్త సరిస్ నంబర్లు జారీ చేస్తామని డీటీసీ ఇ.మీరాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సిరీస్‌లలో ఉన్న ప్రీమియం నంబర్లకు వాహనదారులు తగిన ఫీజు చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు. ఆ నంబర్లకు పోటీ ఏర్పడితే రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం నిర్వహించి అధిక బిడ్ వేసిన వారికి కేటాయిస్తామని ఆయన వివరించారు.

నూతన సిరీస్‌లు ఇలా..

ఆఫీసు	సిరీస్
విజయవాడ	ఏపీ16 డీఆర్
గుడివాడ	ఏపీ16 డీఎస్
నందిగామ	ఏపీ16 డీయూ
మచిలీపట్నం	ఏపీ16 డీటీ
నూజివీడు	ఏపీ16 డీవై
జగ్గయ్యపేట	ఏపీ16 డీఎక్స్

తేదీ	అందుబాటులో ఉన్న నంబర్లు
16.08.2107 :	1, 99, 333, 555, 123, 222, 369, 3, 5, 6, 7, 111, 234, 306, 405, 789
17.08.2017 :	9, 666, 777, 888, 444, 567, 780, 818, 909, 1188, 1234, 1314, 1818 1899, 2277, 2772.
18.08.2017 :	999, 2222, 3333, 4444, 1111, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3699, 4545, 4554, 4567.
19.08.2017 :	9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099.

నేటి నుంచి నెమలిలో పవిత్రోత్సవాలు

నెమలి(గంపలగూడెం) : ప్రసిద్ధ నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, పవిత్రోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వై.శివ రామయ్య, పాలకవర్గ కమిటీ చైర్మన్ వడ్ల మూడి రాజశేఖర్ తెలిపారు. తొలి రోజు

- 15 శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక
- నాలుగు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు



13వ తేదీ సాయంత్రం విష్వక్సేన పూజతో ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు తిరునగరి గోపాలాచార్యులు, అర్చక బృందం ప్రారంభిస్తారు. అఖండదీపారాధన, దీక్షాస్వీకరణ, రక్షాబంధన, అంకురార్పణ, వాస్తు హోమాలు నిర్వహిస్తారు. సోమవారం ఉదయం పవిత్రశుద్ధి, అగ్నిప్రతిష్టాపన, ఆదివాసము, సాయంత్రం పవిత్రామాలలకు శయనాధివాసము నిర్వహిస్తారు. మంగళవారం స్వామి జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. అష్టకలశ స్నపన, పవిత్రమాలల అలంకరణ, ఉదయం 9 గంటలకు 1,008 తులసీ దళాలతో సహస్రనామార్చన, 108 తామరపూలతో అష్టోత్తర శతనామపూజ, ద్వాదశాక్షరీ మహాయజ్ఞం నిర్వహిస్తారు. అనంతరం స్వామికి ప్రత్యేకంగా తయారుచేసిన తొమ్మిది రకాల ప్రసాదాలతో మహా నివేదన చేస్తారు. సాయంత్రం నవనీతాలంకరుడైన స్వామి ఉట్టి ఉత్సవం, గ్రామోత్సవం, పౌర్ణరీక మహాశాంతి హోమం , 16వ తేదీన పూర్ణాహుతి, శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి శాంతి కల్యాణం, పవిత్ర విసర్జనతో ప్రత్యేక కార్యక్రమాలు ముగుస్తాయని శివరామయ్య, రాజశేఖర్ వివరించారు.

సెంచరీలతో చెలరేగిన నరేర్ రెడ్డి, కరణ్

విజయవాడ స్పోర్ట్స్ : మూలపాడులో శనివారం ప్రారంభమైన గోకరాజు గంగరాజు క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ ట్రోఫీలో ఆంధ్రా బ్లూ జట్టు పట్టు బిగించింది. ఆంధ్రా గ్రీన్, ఆంధ్రా బ్లూ జట్ల మధ్య ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బ్లూ జట్టు 83 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 361 పరుగులు చేసింది. జట్టులో నరేన్‌రెడ్డి (161), కరణ్ (107) సెంచరీలో నాటౌట్‌గా నిలిచారు. మహీప్ (31), గుల్ఫామ్ (27) రాణించారు. ఆంధ్రా గ్రీన్ జట్టు బౌలర్లు మోయినుద్దీన్, హరీష్, ఆశిష్ ఒక్కో వికెట్ తీశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు



అన్నదాన పథకానికి విరాళాలు అందజేస్తున్న దాతలు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన భక్తులు శనివారం విరాళాలు అందజేశారు. నగరానికి చెందిన కుదుళ్ల భాగ్యశ్రీ, కోడూరి లక్ష్మి కుటుంబ సభ్యులు ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇచ్చారు. భాగ్యశ్రీ రూ.1,00,116, లక్ష్మి రూ.1,01,116 చొప్పున విరాళాలను ఆలయ అధికారులకు అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పాలకమండలి సభ్యులు ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందించారు.

శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు డిమాండ్



లడ్డూప్రసాదాల కోసం లైనులో ఉన్న భక్తులు

విజయవాడ కల్చరల్ : శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయానికి డిమాండ్ పెరిగింది. టీటీడీ ప్రతి నెల రెండో శనివారం దూరదర్శన్ కార్యాలయం సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో లడ్డూ ప్రసాదాలను నామమాత్రపు ధరకు విక్రయిస్తోంది. ఉయదం ఆరు గంటల నుంచి భక్తులు లడ్డూల కోసం లైనులో వేచి ఉన్నారు. ఒక్కొక్కరికి రెండు లడ్డూల చొప్పున విక్రయించారు. తూర్పు గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి కూడా భక్తుల ప్రసాదాల కోసం వచ్చారు. కల్యాణ మండపం మేనేజర్ శోభారాణి భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

టీటీడీ నిర్వహణలోని కల్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న వేంకటేశ్వర స్వామికి అర్చకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో సాయంత్రం ఊంజల్ సేవను నిర్వహిస్తామని అర్చకుడు బృందావనం గోపాలాచార్యులు తెలిపారు.

నవ దంపతులకు అమ్మవారి ఆశీస్సులు



నూతన వధూవరులకు అమ్మవారి ఆశీస్సులు అందజేస్తున్న పండితులు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : అమ్మవారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో నూతన వధూవరులు వచ్చారు. వారికి ఆలయ వేద పండితులు అమ్మవారి ఆశీస్సులను అందజేశారు. అమ్మవారి ప్రసాదంగా పసుపు, కుంకుమ, గాజులతోపాటు శక్తి కంకణాలను అందించారు. పెళ్లయిన వెంటనే అమ్మవారిని దర్శించుకోవడం తోపాటు ఆశీస్సులు అందుకోవడం ఆనందంగా ఉందని నూతన దంపతులు తెలిపారు.

Weekend
Sunday
13 August 2017
సాక్షి 10-11

ఒక్కడు


గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్న విశ్వేశ్వరయ్య ప్రసాద్

కనకదుర్గమ్మ వారధి.. వస్తుంటాం.. వెళ్తుంటాం. చుట్టూ ఇసుక, మధ్యలో అక్కడక్కడ జలపాతాలు.. ఆ పక్కనే పచ్చటి పచ్చిక. చూస్తాం.. కంటితోనే ఆస్వాదిస్తాం. ఇన్‌కంటాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మాత్రం ఆ ప్రకృతిలో ఓ ప్రత్యేకతను గమనించారు. దానిని తన అభిరుచికి అనుగుణంగా మలచుకున్నారు. పచ్చికను మచ్చిక చేసుకుని గోల్ఫ్ కోర్సుగా వాడుకుంటున్నారు. ఒకే ఒక్కడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

విజయవాడ స్పోర్ట్స్ : నగరానికి చెందిన ఇన్‌కంటాక్స్ ఆడిటర్ ఎం.విశ్వేశ్వరయ్య ప్రసాద్ మూడేళ్లుగా కృష్ణానది కనకదుర్గమ్మ వారధి, విజయవాడ క్లబ్ కింది భాగంలో తూర్పువైపున గోల్ఫ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. రోజూ ఒక సహాయకుడితో వారధికి కింద నదిలో పచ్చిక ఉన్న ప్రాంతంలో ప్రాక్టీస్ చేస్తారు. పాశ్చాత్య దేశాలతో పాటు బ్యాంకాక్, సింగపూర్, దుబాయి వంటి దేశాల్లో ఎక్కువగా రాయల్ ఫ్యామిలీస్, కార్పొరేట్ వ్యాపారవేత్తలు గోల్ఫ్ ఆడుతుంటారు. అందుకే ఈ ఆటను రిలాక్స్‌డ్ గేమ్ అంటారు. గోల్ఫ్ కోర్సు ఏర్పాటు కోట్లాది రూపాయల ఖర్చుతో కూడుకున్నది. మనరాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నంలో మాత్రమే గోల్ఫ్ కోర్సులున్నాయి. విశాఖపట్నం గోల్ఫ్ కోర్సు బ్రిటీష్ కాలం నాటిది. నూతన రాజధాని అమరావతిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నా ఇప్పటివరకు ఆ వైపు ప్రయత్నాలు దాదాపు లేవనే చెప్పాలి.

“ మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నా..

నేను మూడేళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్నాను. చిన్నతనంలో సెయింట్ జేవియర్స్ కళాశాలలో చదవాలనుకుని కోల్‌కతా వెళ్లినప్పుడు అక్కడ మాకు తెలిసిన అంకుల్ ఒకరు గోల్ఫ్ ఆడుతుంటే చూసి మక్కువ పెంచుకున్నాను. అప్పుడప్పుడు విశాఖపట్నం, హైదరాబాద్, రాజమండ్రిలో ఉండే గోల్ఫ్ కోర్సులకు వెళ్తుంటాను. అమరావతిలో కూడా ఉంటే బాగుంటుంది. కానీ, స్థలం కావాలి. ఆడేవాళ్లు కూడా ఇక్కడ తక్కువ. చాలా రిలాక్స్ గేమ్ ఇది. ప్రకృతిని ఆస్వాదించేవారు గోల్ఫ్ కోర్సులకు వెళ్లేందుకు ఇష్టపడతారు. వారధి కింద కొంత ఆ వాతావరణం, మంచిగాలి వీస్తుండడంతో రోజూ రెండు మూడు గంటలు ప్రాక్టీస్ చేస్తుంటాను. వెలగపూడిలో అభివృద్ధి చేయాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రస్తుతానికి ఇక్కడ అభివృద్ధి చేస్తే అనేక మంది వ్యాపారవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతర ఉన్నతాధికారులు, రాజధానికి వచ్చే విదేశీయులు వచ్చే అవకాశం ఉంటుంది. నదిలో నిత్యం ప్రాక్టీస్ చేసుకునేందుకు అవకాశం లేదు. కానీ, సంవత్సరంలో 8 నుంచి 9 నెలల పాటు ప్రాక్టీస్ చేసుకోవచ్చు. వరదలొస్తే మాత్రం కోర్సు మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలి. ”

అమరావతిలో ఎప్పుడు?



గోల్ఫ్ ప్రాక్టీస్ చేయడానికి కనీసం 20 ఎకరాల స్థలం కావాలి. 18 హోల్స్ (రంధ్రాలు), 9 హోల్స్ కోర్సులు ఉంటాయి. ప్రకృతిని ఆస్వాదించేవాళ్లు ఈ ఆటను ఇష్టపడతారు. పచ్చటి మైదానం, పెద్ద చెట్లు, చిన్న పొదలు, ఇసుక తిన్నెలు, నీటి కుంటలు, చెరువులు, దారులు ఇలా ఆహ్లాదకర వాతావరణం గోల్ఫ్ కోర్సులో భాగం. 10 రకాల పుట్టర్‌లు (బ్యాట్‌లు) ఉంటాయి. బాల్‌ను 72 సార్లు (హిట్టింగ్) కొట్టేందుకు అవకాశం ఇస్తారు. ఆయా ప్రాంతాల్లో 18 హోల్స్ ఉంటాయి. మధ్యలో పెద్దచెట్లు, పొదలు, ఇసుక తిన్నెలు, నీటి చెరువులు, దారులు ఉంటాయి. ఎవరు తక్కువ సార్లు బాల్‌ను ఆయా ప్రాంతాల్లో ఉన్న హోల్స్‌కు పంపుతారో వారినే విజేతలుగా ప్రకటిస్తారు. రాజధాని ఫ్లేవర్ కనిపించేందుకు వెలగపూడిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటుచేయాలనుకున్నా ఇప్పట్లో నెరవేరు పరిస్థితి లేదు. వీరపనేనిగూడెం వద్ద గోల్ఫ్ కోర్సు పెట్టాలనే ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు. గుంటూరు, కృష్ణాజిల్లాల్లో గోల్ఫ్ కోర్సులు లేవు.



'సౌర'భం

కూసింత కళాపోషణ ఉండేలా కానీ, సాధ్యం కానిదేదీ ఉండదని నిరూపించాడు ఈ రైతు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా సరిగ్గా లేక, పొలం ఎండిపోతున్న తరుణంలో.. పెదపులిపాకకు చెందిన ఓ రైతు సోలార్ పలకలను ఇలా పొలంలో ఏర్పాటుచేసి ఆకట్టుకున్నాడు.

ఫొటో : విజయకృష్ణ, విజయవాడ



సోయగం

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నగరంలో చిన్నికృష్ణుల విగ్రహాలు అందంగా ముస్తాబయ్యాయి. ప్రధాన రహదారుల కూడళ్లలో రాజస్థాన్ నుంచి వచ్చిన పనివారు ఈ విగ్రహాలు తయారుచేస్తున్నారు. గొల్లపూడిలో శ్రీకృష్ణుడి విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న మహిళ.

ఫొటో : కందుల చక్రపాణి, విజయవాడ

కుడి ఎడమైతే..



నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే

చేతిగీతను బట్టే మనిషి తలరాత మారుతుందంటారు. కానీ, వీరు మాత్రం తమ చేతిరాతతో భవితను బంగారుమయంగా మార్చుకుంటున్నారు. సాధారణంగా ఎవరికైనా కుడి చేతివాటం ఉంటుంది. అందుకు విరుద్ధంగా వీరు ఎడమ చేత్తో రాస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇంకొందరు ఏకంగా చిత్రాలు గీస్తూ ఆకట్టుకుంటున్నారు. నేడు (ఆదివారం) ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే సందర్భంగా వారి గురించి క్లుప్తంగా..

- మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) /కంకిపాడు (పెనమలూరు)


ఎం.శ్రీజ


బి.తరుణి

ముత్యాల్లాంటి అక్షరాలు

ఎడమ చేత్తో రాస్తూ జాతీయస్థాయి రాత పరీక్షల్లోనూ ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్నారు వీరు. ఈడుపుగల్లులోని నలందా పాఠశాలలో ఎం.శ్రీజ (8వ తరగతి, పెనమలూరు), బి.తరుణి (పదో తరగతి, గొడవర్రు) విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరిదీ ఎడమ చేతివాటం. సాధారణంగా కుడిచేత్తో రాసినంత వేగంగా ఎడమ చేత్తో రాయలేరనుకుంటాం. అది అవాస్తవం అంటున్నారు శ్రీజ, తరుణి. చదువు, క్రీడలు.. అన్నింటా రాణిస్తూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరుస్తున్నారు. గత ఏడాది మహారాష్ట్రలోని పూణెలో నిర్వహించిన జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్ (రాత పరీక్ష) పోటీల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకుని అందరి మెప్పు పొందారు. ఎంతో సునాయసంగా మేము రాయగలం. పరీక్షలు సైతం రాసేస్తాం.. అంటున్నారు వారిద్దరూ..

మనసు ప్రశాంతంగా ఉంటుంది

నా చిన్నప్పటి నుంచే లెఫ్ట్‌హ్యాండ్‌తో రాయడం అలవాటు. డ్రాయింగ్ కూడా అలాగే వేస్తాను. కుడిచేయి కంటే ఎడమ చేత్తోనే బొమ్మలు బాగా వస్తాయి. ఎడమ చేత్తో రాయడం, బొమ్మలు వేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. పాజిటివ్ థింకింగ్ అలవాటైంది.

– ఆరేపల్లి అప్పారావు, రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్





సులభంగా రాస్తాను..

చిన్నతనం నుంచి లెఫ్ట్‌హ్యాండ్‌తోనే అన్ని పనులు చేస్తున్నా. 16 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో ఉన్నాను. అప్పటి నుంచి బోర్డుపై రాయడం, పుస్తకంలో బొమ్మలను బోర్డుపై గీయడంతో పాటు ల్యాబ్‌లో అన్ని పనులు లెఫ్ట్ హ్యాండ్‌తోనే చేస్తున్నాను. కుడి చేత్తో ఏ పనీ చేయలేను.

– తుర్లపాటి నాగ వెంకట శివసూర్య సత్యదేవ్, కెమిస్ట్రీ అధ్యాపకుడు



నా బలం నా చెయ్యే..

ఎడమ చేత్తో రాయడం వల్ల నేను ఏ రోజూ ఇబ్బంది పడలేదు అంటున్నారు ఉపాధ్యాయుడు చెరుకూరి శ్యాంసోదరబాబు. ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 'మా స్వగ్రామం నాగాయలంక. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైరయ్యాను. ప్రస్తుతం గ్రామంలో వ్యవసాయం చూసుకుంటున్నాను. చిన్నతనం నుంచి నాకు ఎడమ చేతివాటం. ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటూనే ఈడుపుగల్లు నలందలో సైన్స్, సోషల్ బోధిస్తున్నాను. ఎడమ చేత్తో రాయడం వల్ల ఆలోచనలు కూడా వినూత్నంగా ఉంటాయని, నాయకత్వ లక్షణాలు, అందరిలోనూ ప్రత్యేకం అనే భావనతో ఉంటాను. రెండేళ్లలో రాష్ట్రస్థాయిలో రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నాను. నా బలం నా చెయ్యే.' అన్నారు.

– శ్యాంసోదరబాబు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత

కళల కాణాచి తెనాలి నుంచి జాతీయ రంగస్థలంపైకి దూసుకెళ్లిన నర్తకి చల్లా వేదవల్లి.. ప్రస్తుతం కువైట్‌లో మన కూచిపూడి మువ్వల సవ్వడి చేస్తున్నారు. చిన్నతనం నుంచీ ప్రాణంగా సాధనచేసి, తనకు కీర్తిప్రతిష్టలు తీసుకెచ్చిన నాట్యాన్ని కొనసాగిస్తూనే నృత్యగురువుగా మారారు. ఎడారి దేశంలో భారతీయ బిడ్డలకు 'కూచిపూడి'లో శిక్షణ ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే నృత్యోత్సవాలకు శిష్యులతో సహా వచ్చి ప్రదర్శనలిస్తున్నారు.

వేదవల్లి.. నృత్య సౌరభాలు వెదజల్లి

- ప్రవాస భారతీయులకు కూచిపూడి నృత్య శిక్షణ
- ఎనలేని కీర్తిని ఆర్జించిన తెనాలి నర్తకి
- నేడు తెనాలిలో సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కారం





తెనాలి : చిన్నతనంలో సోదరుడి ప్రోత్సాహంతో వేదవల్లి కాళ్లకు గజ్జె కట్టారు. తొలుత చదలవాడ నారాయణరావు శిక్షణ తర్వాత 1986 నుంచి నాట్యాచార్య, దేవపారిజాతం అవార్డు గ్రహీత ఎండీ గిరి దగ్గర శిక్షణ తీసుకున్నారు. కళనే ప్రియంగా పదనర్తనాన్నే శ్వాసగా మలచుకుని కూచిపూడి నృత్యాన్ని వంట పట్టించుకున్నారు.దేశంలోని ప్రతిష్టాత్మక వేదికలపై ఎన్నో ప్రదర్శనలిచ్చారు. 1996లో ముంబయిలో హేమమాలిని, శోభానాయుడు, రాధా రాజారెడ్డి, వెంపటి రవిశంకర్ వంటి నాట్యదిగ్గజాలు నర్తించిన వేదికపై గజ్జె కట్టారు. అనేక సత్కారాలు, బిరుదులు అందుకున్నారు. అకాడమీ ఆఫ్ ఇండియన్ డ్యాన్సెస్ 1993లో తిరుపతిలో జరిపిన అఖిల భారత నృత్యపోటీల్లో కూచిపూడి, భరతనాట్యం రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతిని, మూడేళ్లకోసారి ఇచ్చే 'సూపర్ డ్యాన్స్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. నృత్య సామ్రాజ్ఞి, నాట్యమయూరి, ముంబయిలో సింగారమణి.. వంటి అవార్డులెన్నో వరించాయి.

కువైట్‌లో నృత్య పాఠశాల

భర్త ఉద్యోగరీత్యా కొంతకాలం హైదరాబాద్‌లో, తొమ్మిదేళ్ల క్రితం కువైట్ వెళ్లారు. భర్త ఉద్యోగానికీ, కొడుకు స్కూల్‌కు వెళ్లాక ఏమీ తోచని స్థితి తనను వేధించింది. రోజులు నిస్సారంగా గడిచిపోతున్న కాలంలో అనుకోకుండా వెళ్లిన ఒక వేడుక తన జీవితాన్ని నాట్యంకేసి మలుపు తిప్పిందని ఆమె చెప్పారు. ఎంప్లాయీస్ గెట్ టు గెదర్‌లో కలిసిన గృహిణులతో మాటామంతీ ఇందుకు కారణం. తెలుగువాళ్లు కాకున్నా, ఇతర రాష్ట్రాల్లోని గృహిణులు కొందరు పరిచయమయ్యారు. వారి పిల్లలకు నాట్యం నేర్పిస్తే బాగుంటుందనే ఆలోచనతో సంప్రదిస్తే, సానుకూల స్పందన వచ్చింది. ఇంటికి దగ్గర్లోనే నృత్య పాఠశాల ఏర్పాటైంది. రోజూ సాయంత్రం శిక్షణ సాగింది. ఏడాది గడిచేసరికి 20 మంది శిష్యులు తయారయ్యారు. 2013, 2015 జనవరిలో హైదరాబాద్‌లో కూచిపూడి నృత్యోత్సవాల్లో శిష్యులతో సహా పాల్గొన్నారు. మళ్లీ కృష్ణా పుష్కరాల్లో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేదవల్లి బృందం నృత్యప్రదర్శన ఇచ్చింది. నాట్యంతో ఎంతో అలౌకికమైన శారీరక, మానసిక ఆనందం కలుగుతుందని, అందుకే నాట్యం తన ప్రాణం అంటారు వేదవల్లి.